కర్నాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

ప్రథమ భాష - తెలుగు

**TELUGU FIRST LANGUAGE**

# 7

ఏడవ తరగతి

భాగం – 1

**పరిష్కృత ప్రతి**

**(Revised)**

@KTBS NOT TO BE REPUBLISHED

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# PREFACE

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are there core subjects namely mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities.
- learning to shift from rote methods.
- enriching the curriculum beyond textbooks.
- learning experiences for the construction of knowledge.
- making examinations flexible and integrating them with classroom experiences.
- caring concerns within the democratic policy of the country.
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning.
- the child is the constructor of knowledge.

The new books are produced based on three fundamental approaches namely.

Constructive approach, Spiral Approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

The most important objectives of teaching language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The textbook society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society (R)
Bengaluru, Karnataka

**Prof. G. S. Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society (R)
Bengaluru, Karnataka

© KTBS NOT TO BE REPUBLISHED

## ముందుమాట

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం 2005 లోని సూచనలకు అనుగుణంగా కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం తమ పాఠ్య ప్రణాళికను పరిష్కరించుకుంది. దీనిని అవగాహన చేసుకుని తదనుగుణంగా పాఠ్యాంశాలను ఎంపికచేసుకుని 7వ తరగతి ప్రథమభాష తెలుగు పాఠ్యపుస్తకాన్ని తయారుచేయడం జరిగింది.

దాదాపు ప్రతి పాఠంలోనూ రాసినవారి పరిచయం, ఉద్దేశం, అవసరమైన పూర్వాపర వివరణ, కొత్త పదాలకు అర్థాలు, అవసరమున్న చోట్ల భాషాభ్యాసాలను చేర్చడం ద్వారా నిర్దిష్ట పాఠ్యాంశాన్ని పిల్లలు సమర్థవంతంగా గ్రహించడానికి అనుకూలంగా ఉండేటట్లు కూర్చడం జరిగింది. పరిసరం, నైతిక విలువల అవగాహన కోసం విశేష ప్రాధాన్యం ఇవ్వబడింది. అభ్యసనం ఆహ్లాదకరంగా ఉండేటట్లు రూపొందించబడి, కొత్తదనంతోపాటు మూల సాహిత్యంలోని సొగసును నిలుపుకుంటూ అంకాల అభ్యసనానికి అనువుగా తయారుచేయబడింది. సమాజంలో శాంతికి భంగం కలుగకుండా ఉండేటట్లు ఈ పాఠ్య వస్తు రచనలో విశేషమైన జాగరూకతను పాటించడం జరిగింది. ముఖ్యంగా జాతీయ విలువల్ని, జాతీయ భావసమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా సరళశైలి నుంచి సంక్లిష్టశైలికి పాఠాలను కూర్చడమైంది. వ్యాకరణాంశాలను ఆయా పాఠాల అభ్యాస వేదికలో ఇవ్వడం జరిగింది.

ఈ పాఠ్యపుస్తకం విద్యార్థుల్లో భాషా సాహిత్యాలపట్ల మంచి అవగాహనను, ఆసక్తిని కలిగిస్తుందని మా విశ్వాసం. ఈ మాకృషిని ఉపాధ్యాయ బృందం సహృదయంతో స్వీకరించాల్సిందిగా కోరుకుంటూ మీ అమూల్యమైన సలహాలను ఆహ్వానిస్తున్నాం.

ఈ పాఠ్య పుస్తకాన్ని రాయడంలో సంపూర్ణ సహకారం అందించిన రచనా సమితి సభ్యులందరికి, రచనా సమితి వారికి సహాయ సహకారాలు అందించిన కర్నాటక పాఠ్య పుస్తక సమితి నిర్వాహకుల వ్యవస్థాపక నిర్దేశకులకు, ఉప నిర్దేశకులకు, సహాయ నిర్దేశకులకు కృతజ్ఞతాంజలులు.

మునగాల పరంధామ రెడ్డి
అధ్యక్షులు
పాఠ్యపుస్తక రచనా సమితి

© KTBS NOT TO BE REPUBLISHED

## TEXT BOOK COMMITTEE

| | | |
|---|---|---|
| **Chairperson** | : | **Dr. M. Parandhama Reddy,** Central Institute of Indian Languages, Manasagangotri, Mysuru-6. |
| **Members** | : | **Sri M. Venkataramanappa,** Headmaster, Govt. Telugu Higher Primary School, Murphy Town, Ulsoor, Bengaluru-8. |
| | : | **Sri T. Anandeswara Rao,** Headmaster, Govt. Telugu Higher Primary School, Coxtown Jeewanhalli, Bengaluru-05. |
| | : | **Smt. B. Lakshmi Devi,** CRP. BEO/BRC Office North- 3, Kamaraj Road, Shivajinagar, Bengaluru- 42. |
| | : | **Smt. B. Sharmila Reddy,** AM, SBT, Govt. Telugu Higher Primary School, Viveknagar, Bengaluru-47. |
| | : | **Smt. R.S. Usharani,** AM, Govt. Telugu Higher Primary School, Murphy Town, Ulsoor, Bengaluru-8. |
| **Scruitiniser** | : | **Dr. M. Ramanatham Naidu,** Deputy Registrar & Head, Department of Telugu Studies, Karnataka State Open University, Mysuru. |
| **Artist** | : | **Sri Kalappa Madabal,** Sindhi High School, Shivananda Circle, Bengaluru-6. |
| **Chief Co-ordinator** | : | **Prof. G. S. Mudambadithaya,** Curriculum, Revision and Text Book Preparation, Text Book Society, Bengaluru-85. |
| **Chief Advisors** | : | **Sri Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85. |
| | : | **Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85. |
| **Programme Co-ordinator** | : | **Smt. Chandrakala,** A.D.P.I, Karnataka Text Book Society(R.),Bengaluru -85. |

@KTBS NOT TO BE REPUBLISHED

# ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರೀಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

© KTBS NOT TO BE REPUBLISHED

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

©KTBS
NOT TO BE REPUBLISHED

**(ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ನಿವೃತ್ತ ತೆಲುಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀ ಶಂಕರೆ ಗೌಡ** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

NOT TO BE REPUBLISHED

C1E1I9

# విషయ సూచిక


| క్ర.సం. | పద్య భాగం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | తల్లే దైవం (గేయం) | | 01 |
| 2. | సుభాషితాలు | వేమన, బద్దెన, అప్పలనరసింహం, మారన వెంకయ్య | 05 |
| 3. | పొడుపు కథలు | డా॥ ఎం. నళినీ మోహన్ | 11 |
| 4. | తెలుగువాడు | డా॥ సి. నారాయణరెడ్డి | 17 |
| 5. | విపరీత భక్తి | దువ్వూరి రామిరెడ్డి | 22 |
| క్ర.సం. | గద్య భాగం | | పుట సంఖ్య |
| 1. | పెళ్ళిసందడి | సత్తెనపల్లి రామ్మోహనరావు | 26 |
| 2. | వాల్మీకి | | 34 |
| 3. | విరామ చిహ్నాలు | | 42 |
| 4. | దుర్గాబాయి దేశ్ ముఖ్ | | 45 |
| 5. | లేఖ | | 51 |


@KTBS NOT TO BE REPUBLISHED

# 1. తల్లే-దైవం (గేయం)

B8Y5X3

పరిచయం :

ఈ గేయం అమ్మ పిలుపు కమ్మదనాన్ని, అమ్మకుఉన్న స్థానాన్ని, అమ్మ గొప్పతనాన్ని తెలియజేస్తుంది.

అమ్మ నన్ను కన్నందుకు వందనాలు
అమ్మ నన్ను పెంచినందుకు వందనాలు ॥ అమ్మ ॥

నవమాసాలు మోసితివమ్మా !
నాకు జన్మ నిచ్చితివమ్మా !
ఎండకూ పోనివ్వలేదు
వానకూ రానివ్వలేదు
చేతులనే ఉయ్యాలను చేసి
కోయిల నువ్వై జోలపాడినవ్ ॥ అమ్మ ॥



©KTBS NOT TO BE REPUBLISHED

పాలతో ప్రాణం పోసి
పెరుగుతో అన్నం పెట్టి
బుగ్గలారిపోకుండా
ముద్దులెన్నో మూటగట్టి
పాపలా పెంచిన తల్లి
కోటి ఆశలతో పెంచితివమ్మా ! ॥ అమ్మ ॥

పువ్వుల్లో అమ్మ ఉన్నది
నవ్వుల్లో అమ్మ ఉన్నది
పువ్వుకూ అమ్మ ప్రాణం
నవ్వుకూ అమ్మ జీవం

అమ్మ లేనిదే లోకమె లేదు
అమ్మను మించిన దైవం లేదు  || అమ్మ ||

నడతలో మంచిని పెంచి
గుండెలో ధైర్యం నింపి
నీతి తప్పిపోకుండా
రీతులెన్నో నేర్పితివమ్మా !
ఇరుగుపొరుగులకు మెచ్చినవాళ్ళం
తెలుగుతల్లికి ముద్దుబిడ్డలం  || అమ్మ ||

@KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| కనడం | పెంచటం | మోయు | మూటగట్టు |
| నడత | రీతి | ఇరుగు పొరుగు | ఇష్టసఖులు |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

సాకు = అనుక్షణం తోడుగా ఉండి పెంచటం ; రీతులు = మంచి అలవాట్లు; సఖులు =స్నేహితులు ; నడత = ప్రవర్తన, గుణం; జోల = పసిబిడ్డను నిద్రపుచ్చడానికి తల్లి పాడే పాట.

## అభ్యాసాలు

I. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.

1. పోవడం ×
2. ఆశ ×
3. మంచి ×
4. ధైర్యం ×

II. కింది పదాలను కలిపి చదవండి.

1. రీతులు + ఎన్నో =
2. పెంచితివి + అమ్మ =
3. బుగ్గలు + ఆరిపోకుండా =

III. కింది పదాలను విడదీసి చదవండి.

1. ముద్దులెన్నో = ముద్దులు + ఎన్నో (ఉకార సంధి)
2. మోసితివమ్మా = మోసితివి + అమ్మా (ఇకార సంధి)

IV. కింది వాటికి పర్యాయ పదాలు తెలుసుకోండి.

1. వందనాలు = నమస్కారాలు, దండాలు.
2. అమ్మ = తల్లి, జనని, మాత.
3. ఉయ్యాల = ఊయల, డోల, డోలిక.
4. గుండె = హృదయం, ఎద.
5. ఆశ = కోరిక, వాంఛ, ఇచ్ఛ, ఈప్సితం, అభీష్టం.

V. కింది వాటికి నానార్థాలు తెలుసుకోండి.

1. కోటి = వింటికొన, నూరు లక్షలు, సమూహం.
2. ఆశ = దిక్కు, కోరిక

VI. కింది సమాసాలను తెలుసుకోండి.

1. నవమాసాలు = తొమ్మిది మాసాలు (ద్విగు సమాసం)
2. ముద్దుబిడ్డలు = ముద్దైన బిడ్డలు
(విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం)

NOT TO BE REPUBLISHED
©KTBS

VII. కింది ప్రకృతి-వికృతులను తెలుసుకోండి.

1. ఆశ - ఆస
2. ప్రాణం - పానం

VIII. కింది ఖాళీలను సరైన జవాబుతో నింపండి.

1. ఎండకూ ......................
2. కోటి .................. పెంచితివమ్మా.
3. అమ్మను మించిన ................ లేదు.
4. కోయిల నువ్వై ..................

IX. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. తల్లి బిడ్డకు దేనితో ప్రాణం పోసింది?
2. తల్లి బిడ్డలో దేనిని పెంచింది?
3. తన బిడ్డకు తల్లి ఎలా జోల పాడింది?
4. తెలుగు బిడ్డలు ఎలాంటివాళ్ళు?

X. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. తల్లే దైవం గేయ సారాంశాన్ని మీ మాటల్లో రాయండి.
2. అమ్మంటే మీకు ఇష్టం ? ఎందుకు తెలపండి. ?
3. మీ అమ్మలో మీకిష్టమైన గుణమేది? ఎందుకు?

* ఉపాధ్యాయులకు సూచనలు :

ఈ గేయాన్ని పిల్లలతో పాడించి, కంఠస్థం చేయించండి.

NOT TO BE REPUBLISHED ©KTBS

# 2. సుభాషితాలు

K5M5B2

శతక పద్యాలకు తెలుగు సాహిత్యంలో గొప్ప స్థానం ఉంది. 'శతకం' అంటే 'నూరు పద్యాల కావ్యం' అని అర్థం ఉన్నా, శతకాలలో నూట ఎనిమిది వరకూ పద్యాలు ఉంటాయి. ఇవి సాధారణంగా భక్తి, నీతి ప్రధానంగా ఉంటాయి. శతకాలలో చెప్పిన నీతులు అన్ని కాలాలకు, అందరికి ఉపయోగపడేటట్లుగా ఉంటాయి. ప్రస్తుత పాఠ్యభాగంలో వేమన, సుమతి, కుమార, భాస్కర శతకాలలోని కొన్ని పద్యాలు ఉన్నాయి.

వేమన శతకాన్ని వేమన, సుమతి శతకాన్ని బద్దెన, కుమార శతకాన్ని పక్కి అప్పలనరసింహం, భాస్కర శతకాన్ని మారద వెంకయ్య అనే కవులు రచించారు.

మానవుని మనుగడకు ఉపయోగపడే విలువలను బోధించడమే ఈ పాఠం ఉద్దేశం.

ఆ.వె. గురువు లేక విద్య గురుతుగా దొరకదు
నృపతి లేక భూమి నియతిగాదు
గురువు విద్య లేక గొప్ప పండితుడౌనె
విశ్వదాభిరామ వినుర వేమ!

ఆ.వె. వాక్కు వలన గలుగు వరమగు మోక్షంబు
వాక్కు వలన గలుగు వసుధ ఘనత
వాక్కు వలన గలుగు నెక్కుడైశ్వర్యముల్
విశ్వదాభిరామ వినుర వేమ!

కం. ధీరులకు చేయు మేలది
సారంబగు నారికేళ సలిలము భంగిన్
గౌరవము దెచ్చు మీదట
భూరి సుఖావహమునగును భువిలో సుమతీ!

కం. సిరి తా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరి తా పోయిన పోవును
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

© KTBS NOT TO BE REPUBLISHED

కం. పెనుకోపము గర్వమును
బ్బును జపలము దురభిమానము వ్యాపారం
బున జొరక యునికియును న
ల్పుని గుణములటంచు తెలివిబొందు కుమారా!

కం. సద్గోష్ఠి సిరియు నొసగును;
సద్గోష్ఠియ కీర్తి బెంచు; సంతుష్టియ నా
సద్గోష్ఠియె యొనగూర్చును;
సద్గోష్ఠియె పాపములను ఛఅచు కుమారా!

ఉ. పండితులైన వారు దిగువందగ నుండగ నల్పుడొక్కడు
ద్దండత పీఠమెక్కిన బుధ ప్రకరంబులకేమి యెగ్గగున్
కొండొక కోతి చెట్టు కొన కొమ్మలనుండగ క్రింద గండభే
రుండ మదేభ సింహ నికురంబము లుండవె చేరి భాస్కరా!

చ. సిరిగల వారి కెయ్యెడల చేసిన మేలది నిష్ఫలంబగున్
నెరి గురి గాదు పేదలకు నేర్పున చేసిన సత్ఫలంబగున్
వఱపున వచ్చి మేఘుడొక వర్షము వాడిన చేల మీదటన్
కురిసిన గాక అంబుధుల గుర్వగ నేమి ఫలంబు భాస్కరా!

భావం :

1. గురువు లేకుండా విద్య క్షుణ్ణంగా రాదు. రాజు లేని రాజ్యంలో క్రమశిక్షణ ఉండదు. విద్యను గురువు ద్వారా నేర్చుకోనివాడు గొప్ప పండితుడు కాలేడు.

2. మంచిమాట వల్ల మోక్షం కలుగుతుంది. మాటవల్ల మంచి పేరు వస్తుంది, సంపద కూడా లభిస్తుంది. అందువల్ల మాటను సముచితంగా ప్రయోగించాలి.

3. ఓ మంచిబుద్ధి కలవాడా! ధీరులకు చేసే సహాయం టెంకాయ లోపలికి నీళ్ళు వచ్చినట్లు కనపడని విధంగా ఎంతో మేలు చేస్తుంది. తరువాత గౌరవాన్ని, సుఖాన్ని కలిగిస్తుంది. అంటే తగిన వారికి చేసిన సహాయం ఆలస్యంగా అయినా మంచి ఫలితాన్ని ఇస్తుంది.

4. ఓ మంచిబుద్ధి కలవాడా! టెంకాయ లోపలికి నీళ్ళు వచ్చినట్లు సంపద కూడా తెలియకుండానే వస్తుంది. అలాగే ఏనుగు పీల్చివేసిన వెలగపండులోని గుజ్జులాగా, సంపద కూడా తెలియకుండానే మాయమవుతుంది.

5. ఓ కుమారా! ఎక్కువ కోపం, గర్వం, పొంగిపోవటం, స్థిరత్వం లేకపోవటం, తనకు మించినవాడు లేడనే అహంకారం, ఏ పనీ చేయకుండా సోమరిగా ఉండడం అనేవి అల్పుని గుణాలు అని తెలుసుకోండి.

6. సజ్జనుని ప్రసంగం సంపదను ఇస్తుంది. కీర్తిని పెంచుతుంది. తృప్తిని ఇస్తుంది, పాపాలను తొలగిస్తుంది.

7. కోతి ఒకటి చెట్టుపైన కూర్చున్నంత మాత్రాన కింద సంచరించే గండభేరుండాలు, మదపుటేనుగులు, సింహాల గుంపులకు వచ్చిన తక్కువతనం ఏమి లేదుకదా! అదే విధంగా పండితులైనవారు కింద కూర్చుని, పామరుడు ఉన్నతాసనంపైన కూర్చున్నంత మాత్రాన ఆ పండితునికి ఏమి అల్పత్వంరాదు.

8. ధనవంతునికి మనం చేసే మేలు వ్యర్థం. పేదవానికి మేలు చేస్తే ప్రయోజనం కలుగుతుంది. వానలు లేక ఎండిపోతూఉన్న చేలమీద మేఘుడు వర్షిస్తే ఫలితం ఉంటుందిగాని, సముద్రం మీద కురిస్తే ప్రయోజనం ఉండదు కదా!

NOT TO BE REPUBLISHED ©KTBS

కొత్త పదాలు :

| | | | | |
|---|---|---|---|---|
| నియతి | కాసారము | వసుధ | నారికేళము | సలిలము |
| సుఖావహము | అంబుధులు | మదుపు | బుధ ప్రకరంబు | కరణిని |
| నికురంబులు | ఎయ్యెడల | నెరిగురి | వఱపు | |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

నియతి = నియమబద్ధమైన; కాసారము = చెరువు, కొలను; వసుధ=భూమి; నారికేళము = టెంకాయ, కొబ్బరికాయ; చపలము = చంచలత్వం; మోక్షము = ముక్తి; సుఖావహము = సుఖాలను కలిగించేది; ఉబ్బు = పొంగిపోవు; అంబుధులు = సముద్రాలు; మదుపు = వినియోగం; బుధ ప్రకరంబు = పండిత సమూహం; ఎగ్గగు = తక్కువగు;

నికురంబులు=సమూహాలు; ఎయ్యెడల=ఎల్లవేళల; కరణిని= ఈ విధంగా; నెరిగురి = సరైన లక్ష్యం; సత్ఫలము = మంచి ఫలం; వఱపు = కరవు.

## అభ్యాసాలు

I. కింది పదాలను గమనించండి.

పండితుడౌనె = పండితుడు + ఔనె

చేసెడివైనను = చేసెడివి + ఐనను

పై పదాలలో ఔనె, ఐనను అనే వాటిని 'అవునె', 'అయినను' అని రాయవచ్చు. ఇలాగే ఐదును 'అయిదు' అని, ఔటును 'అవుటు' అనికూడా రాయవచ్చు.

II. కింది పదాలను విడదీసి రాయండి.

ఉదా : అల్పుడొక్కడు = అల్పుడు + ఒక్కడు

1. వరమగు =
2. మేలది =
3. ధర్మముండిన =
4. చిమ్మటకేమి =
5. గుణములందు =

పై పదాలను విడదీసినప్పుడు మొదటి పదాల చివర 'ఉ' ఉంది. తర్వాతి పదాల మొదట అచ్చులు ఉన్నాయి. వాటిని కలిపినప్పుడు మొదటి పదం చివర ఉన్న 'ఉ' పోయి మిగిలిన హల్లు తర్వాతి పదం మొదట ఉన్న అచ్చుతో కలుస్తోంది. దీన్ని తెలుగులో 'ఉకారసంధి' లేదా 'ఉత్వసంధి' అంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED

III. కింది పదాలకు అదే అర్థాన్ని (పర్యాయ పదాలు) ఇచ్చే రెండు పదాలు రాయండి.

ఉదా : భూమి = నేల, ధరణి.

1. నృపతి = ........................ , ........................

2. ఘనత = ........................ , ........................

3. సలిలం = ........................ , ........................

4. వాక్కు = ........................ , ........................

IV. కింది పద్య పాదాలను పూరించండి.

1. గురువులేక ........................ దొరకదు.

2. సారంబగు ........................ భంగిన్.

3. కరిమింగిన ........................ సుమతీ!

4. అంబుధుల........................ భాస్కరా!

V. (అ) నాలుగో పద్యంలో అల్లుని గుణాలు తెలుసుకున్నారు కదా! గొప్పవారి గుణాలను కొన్నింటిని రాయండి.

1. ..................................................

2. ..................................................

3. ..................................................

(ఆ) రెండో పద్యంలో మంచిమాటల వల్ల కలిగే లాభం చెప్పబడింది. నాలుగు మంచి మాటలు మీరుకూడా రాయండి.

1. ..................................................

2. ..................................................

3. ..................................................

4. ..................................................

@KTBS NOT TO BE REPUBLISHED

VI. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. 'శతకం' అంటే ఏమిటి?
2. ధీరులకు చేసే సహాయ ఫలితం ఎలా ఉంటుంది?
3. ధనవంతునికి చేసే మేలు ఏమవుతుంది?
4. ఎవరికి చేసిన మేలు మంచి ఫలితాన్ని ఇస్తుంది?

VII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. మాట గొప్పతనం ఏమిటి?
2. అల్లుని గుణాలు ఏవి?
3. సంపద ఎప్పుడు పెరుగుతుంది?
4. ప్రయోజనకరమైన మేలు ఏది?
5. ఎటువంటివారు గొప్ప పండితులు కాలేరు?

* ఉపాధ్యాయులకు సూచనలు.

1. అన్ని పద్యాలను విద్యార్థులచేత కంఠస్థం చేయించాలి.
2. విద్యార్థులు పద్యాన్ని అర్థవంతంగా చదివేటట్లు నేర్పించాలి.
3. పద్యాలలోని నీతిని విద్యార్థులచేత వారి సొంతమాటల్లో చెప్పించాలి.
4. కింది తరగతులలో పరిచయం చేసిన కొన్ని నీతి పద్యాలను విద్యార్థులచేత చెప్పించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

# 3. పొడుపు కథలు

E6J2T6

- డా॥ ఎం. నళినీ మోహన్

పరిచయం

పూర్వ కాలంలో అవ్వలు, తాతలు, పెద్దవాళ్ళు కొన్ని పొడుపు కథలు చెప్పి వాటిని విప్పండి అని పిల్లలతో చెప్పినప్పుడు పిల్లలు ఆసక్తితో తెలుసుకోవాలని ప్రయత్నించడం, వాళ్ళు ఆలోచించి తామే జవాబులు చెప్పడం ఆనవాయితీ. అంటే ఒక రకంగా ప్రహేళికల వంటివి. ఇవి బుద్ధికి పదును పెడతాయి. ఇది ఒక సాహిత్య ప్రక్రియ. 'పొడుచు' అనే అర్థం నుంచి 'పొడుపు కథ' అనే మాట ఏర్పడింది.

పొడుపు కథకు పర్యాయపదాలు తెలుగులో చాలా ఉన్నాయి. అడ్డు కథ, ఒడ్డు కథ, చిక్కుముళ్లు, చిట్కాలు, చిటుకులు, తట్లు, మారు కథ, యక్ష ప్రశ్నలు, శాస్త్రం, సమస్యలు మొదలైనవి. సంస్కృతంలో వీటిని ప్రహేళిక అని, ఆంగ్లంలో రిడిల్(Riddle) అని అంటారు.

1. అఖిల జంతు జాతికి అన్నదానము చేయు
ప్రతి ఫలాభిలాష బండిసున్న
నరుడు బుద్ధిలేక నరికివేయను దీన్ని
దీని భావమేమి? తిరుమలేశ!

2. కుళ్ళు తా గ్రహించి ఒళ్ళు శుభ్రము చేయు
దివ్య పరిమళమ్ము దెసల జిమ్ము
జిడ్డు నుండి పుట్టి జిడ్డునే తొలగించు
దీని భావమేమి? తిరుమలేశ!

© KTBS NOT TO BE REPUBLISHED

3. చారలుండు మేన శార్దులమది కాదు
కొమ్మలెక్కి దూకు కోతి కాదు
కట్టె ఆనకట్ట కంట్రాక్టరనరాదు
దీని భావమేమి? తిరుమలేశ!

4. చేత కుంచె లేదు, చెంత రంగులు లేవు
వేళ్ళు లేని మూడు కాళ్ళ ముసలి
కంటికెదుటిదెల్ల క్షణములో చిత్రించు
దీని భావమేమి? తిరుమలేశ!

5. తీగమీద పరుగు తీయు దొమ్మరికాదు
పట్టుకొన్న కరచు పండ్లు లేవు
నరుడు చెప్పినట్లు నడుచు రాక్షసరేడు
దీని భావమేమి? తిరుమలేశ!

6. దేహమెల్ల కళ్ళు దేహాధిపతి కాడు
ముత్తెములను కార్చు చెత్త చేర్చు
తరుణి చేతజిక్కి గిరికీలు తిరుగురా!
దీని భావమేమి? తిరుమలేశ!

7. ఒడలి నిండ కన్నులుండు నింద్రుడు కాడు
కంఠమందు నలుపు! కాడు శివుడు
ఫణులబట్టి చంపు పక్షీంద్రుడా? కాదు
దీని భావమేమి? తిరుమలేశ!

©KTBS NOT TO BE REPUBLISHED

8. పదములారు కలవు బంభరంభా కాదు
తొండముండుగాని దోమ కాదు
రెక్కలుండు కాని పక్షి గానేరదు
దీని భావమేమి? తిరుమలేశ!

భావాలు :

1. సకల జంతువులకు అన్నదానం చేస్తుంది. కాని ప్రతిఫలాన్ని ఆశించదు. అలాంటి దాన్ని బుద్ధిలేని మానవుడు నరికివేస్తాడు. అది ఏమిటి? (చెట్టు)

2. మురికిని తాను గ్రహించి ఒళ్ళంతా శుభ్రం చేస్తూ మంచి సువాసనను వెదజల్లుతుంది. ఇది జిడ్డు నుంచి పుట్టి మలినాన్ని తొలగిస్తుంది. అంటే ఏమిటి? (సబ్బు)

3. శరీరంపై చారలు ఉంటాయి, కాని పెద్దపులికాదు. కొమ్మలపై ఎక్కుతూ దూకుతూ ఉంటుంది కాని కోతికాదు. వంతెన కట్టడంలో సహకరిస్తుంది కాని కంట్రాక్టరు కాదు. అంటే ఏమిటి? (ఉడుత)

4. చేతిలో కుంచె లేదు, దగ్గర రంగులూ లేవు. వేళ్ళులేని మూడుకాళ్ళ ముసలిది. తన కంటికి ఎదురుగా ఉండే వాటిని క్షణంలో చిత్రిస్తుంది, అది ఎవరు? (కెమెరా)

5. తీగమీద పరుగులు తీస్తుంది కాని దొమ్మరి కాదు. ముట్టుకుంటే కరుస్తుంది కాని పళ్ళు లేవు, మనిషి చెప్పినట్లు వింటుంది కాని రాక్షసరాజు కాదు. అంటే ఏమిటి? (విద్యుత్తు)

6. శరీరమంతా కళ్ళుంటాయి కాని శరీరాధిపతి కాదు. ముత్యాలను కార్చుతుంది, చెత్తను తీస్తుంది, ఆడవారి చేతిలో గిరగిరా తిరుగుతుంది. అది ఏమిటి? (జల్లెడ)

7. ఒళ్ళంతా కళ్ళుంటాయి కాని ఇంద్రుడు కాడు. మెడ నల్లగా ఉంటుంది కాని శివుడు కాడు. పాములను బట్టి చంపగలదు కాని పక్షిరాజు గరుడుడు మాత్రం కాదు, అంటే ఎవరు? (నెమలి)

8. ఆరు కాళ్ళుంటాయి కాని తుమ్మెద కాదు. తొండం ఉంటుంది కాని దోమ మాత్రం కాదు, రెక్కలు ఉంటాయి కాని పక్షి కాదు, మరి ఎవరు? (ఈగ)

NOT TO BE REPUBLISHED ©KTBS

కొత్త పదాలు.

| | | | |
|---|---|---|---|
| అఖిల | అభిలాష | కుళ్లు | ఫణులు |
| పరిమళం | శార్దూలం | తరుణి | బంభరం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

అఖిల = సమస్త; అభిలాష = కోరిక; కుళ్లు = మురికి;
పరిమళం = మంచి వాసన; శార్దూలం = పులి; తరుణి = యువతి;
కుంచె = రంగులు వేయడానికి పనికివచ్చే బ్రష్; బంభరం = తుమ్మెద

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. చేత కుంచె లేదు, చెంత.................లేవు
2. జిడ్డునుండి పుట్టి.......................తొలగించు.
3. ప్రతిఫలాభిలాష.....................సున్న.
4. పట్టుకొన్న కరచు...................లేవు.

II. కింది వాటిని జతచేయండి.

| | | |
|---|---|---|
| 1. చారలుండు మేను | (అ) కాళ్ళ మొసలి | (   ) |
| 2. దేహమెల్ల కళ్ళు | (ఆ) చెత్త చేర్చు | (   ) |
| 3. కొమ్మలెక్కి దూకు | (ఇ) దేహాధిపతి కాడు | (   ) |
| 4. ముత్తెములను కార్చు | (ఈ) కోతికాదు | (   ) |
| 5. వేళ్ళులేని మూడు | (ఉ) శార్దూలమదికాదు | (   ) |

@KTBS NOT TO BE REPUBLISHED

III. కింది పదాలకు ప్రకృతి వికృతులను తెలుసుకోండి.

1. రాక్షసి - రక్కసి
2. విద్య - విద్దె
3. ముత్యం - ముత్తెం

IV. కింది పదాలు కలిపి రాయండి

1. ఫల + అభిలాష =
2. కొమ్మలు + ఎక్కి =
3. దేహ + అధిపతి =
4. కంటికి + ఎదుట =

V. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

1. అన్నదానం
2. పరిమళం
3. ఆనకట్ట
4. కుంచె

VI. కింది వాక్యాలకు సరైన విరామచిహ్నాలను గుర్తించండి.

1. దీని భావమేమి తిరుమలేశ
2. చేత కుంచె లేదు చెంతరంగులు లేవు
3. కంఠమందు నలుపు కాడు శివుడు

VII. కింది వాటికి పర్యాయ పదాలు తెలుసుకోండి.

1. తరుణి - యువతి, స్త్రీ
2. పరిమళం - సువాసన, సుగంధం
3. అభిలాష - కోరిక, వాంఛ
4. ధీ - బుద్ధి, మతి

@KTBS NOT TO BE REPUBLISHED

VIII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. ప్రతిఫలాభిలాష లేకుండ అన్నదానం చేసేదెవరు?
2. జిడ్డు నుంచి పుట్టి జిడ్డును తొలగించేది ఏది?
3. మేన చారలుండి ఆనకట్ట కట్టినదెవరు?
4. కంటికెదుటిదంతా చిత్రించేది ఏది?
5. తీగమీద పరుగెత్తేది, పట్టుకుంటె కరిచేది ఎవరు?
6. తరుణి చేత చిక్కి గిరికీలు తిరిగేది ఏది?

IX. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. మీకు తెలిసిన రెండు వేమన పద్యాలను రాయండి?
2. మీకు తెలిసిన రెండు సుమతి శతక పద్యాలను రాయండి?

* ఉపాధ్యాయులకు సూచనలు:

1. మరికొన్ని పొడుపు కథలను పిల్లలకు చెప్పండి.
2. పిల్లలను రెండు జట్లుగా చేసి ఒక జట్టుచేత పొడుపుకథను చెప్పించి మరో జట్టు చేత సమాధానాన్ని రాబట్టాలి.

* విద్యార్థులకు సూచనలు:

1. కొన్ని పొడుపుకథలను సేకరించండి.
2. మీకు తెలిసిన పొడుపు కథలను చెప్పండి.

©KTBS NOT TO BE REPUBLISHED

# 4 . తెలుగువాడు

H5P9Z5

- డా॥ సి. నారాయణ రెడ్డి

కవి పరిచయం :

ఆధునిక కవులలో డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డిగారు ప్రసిద్ధులు. వీరు తెలుగులో అనేక రచనలు చేశారు. వాటిలో 'విశ్వంభర'కు కేంద్ర ప్రభుత్వ జ్ఞానపీఠ పురస్కారం లభించింది. గేయ కవిత్వంలోనూ, వచన కవిత్వంలోనూ వీరి ప్రతిభ అసాధారణమైంది. ఉపన్యాసకునిగాను, పరిశోధకునిగాను, వ్యాసకర్తగాను, సినీ కవిగాను, వివిధ సాహిత్య ప్రక్రియలలో వీరి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది.

'మరో హరివిల్లు' అనే కవితా సంపుటి నుంచి ఈ గేయాన్ని తీసుకోబడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం నాడు ఈ కవితను నారాయణరెడ్డిగారు రాశారు. తెలుగువాడి సంస్కృతి మహా గొప్పదని ఈ కవితలో కవి విపులంగా చెప్పారు. ఆధునిక కవిత్వం గురించి పిల్లలకు పరిచయం చేయడం ఈ పాఠం ప్రధాన ఉద్దేశం.



శాతవాహనుల వంశాన పుట్టినవాడు
కాకతీయుల పోతుగడ్డ మెట్టినవాడు
పల్లెలోనేకాదు ఢిల్లీలో సైతమ్ము
పెద్ద గద్దెలనేలి పేరు కెక్కినవాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

పంచె కట్టుటలో ప్రపంచాన మొనగాడు
కండువా లేనిదే గడపదాటనివాడు
పంచభక్ష్యాలు తన కంచాన వడ్డించ
గోంగూర కోసమై గుటకలేసేవాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

తల్లి బాసకు వేరు ఇల్లు కావలెనంచు
రైళ్ళ పడగొట్టి మారాము చేసెనువాడు
ఏక భాషకు రెండు ఇళ్ళు కావలెనంచు
అఖిల భారతమునే అదర గొట్టెను నాడు
ఎవడయ్యా ఎవడు వాడు ఇం
కెవడయ్యా తెలుగువాడు.
తెలుగు బాసను జుంటి తేనెయని తెగపొగిడి
పొరుగింటి పులుపుపై మరులు పెంచినవాడు
దేశ భాషలలోన తెలుగు లెస్సని చాటె
మల్లెలకు బదులు  లిల్లీలు వలచినవాడు
ఎవడయ్యా ఎవడు వాడు ఇం
కెవడయ్యా తెలుగువాడు.
నేల నల్దెసల డేరాలు నాటినవాడు
అన్ని మానలలోన అట్టె ఒదిగినవాడు
ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఆవకాయ వియోగమసలె సైపనివాడు
ఎవడయ్యా ఎవడు వాడు ఇం
కెవడయ్యా తెలుగువాడు.
మంచి మనసెదురైన మాలలిచ్చేవాడు
బాయి బాయీ అన్న చేయి కలిపేవాడు
తిక్కరేగిందంటే డొక్క చీల్చే వాడు
చిక్కులెరుగానివాడు చిత్తాన పసివాడు
ఎవడయ్యా ఎవడు వాడు ఇం
కెవడయ్యా తెలుగువాడు.

NOT TO BE REPUBLISHED ©KTBS

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| పోతుగడ్డ | మొనగాడు | పంచభక్ష్యాలు | వియోగం |
| కంచం | వడ్డించు | గుటకలేయు | చిత్తాన |
| మారాం | తిక్కరేగు | మరులు | |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

పోతుగడ్డ=బాగా పేరుగాంచిన ప్రదేశం; పంచభక్ష్యాలు=అయిదు రకాలైన ఆహారం (భక్ష్యం=కొరికి తినేది, భోజ్యం=మింగేది, లేహ్యం=నాకదగింది, చూష్యం=జుర్రదగింది, పానీయం=తాగేది); మారాం=గారాబంతోడి పట్టుదల; మరులు=ప్రేమ; వియోగం=దుఃఖం; చిత్తాన=మనసులో; గద్దె=వేదిక, సింహాసనం; కండువా=పైపంచె, తువ్వాలు; బాస=ఒట్టు,ప్రతిజ్ఞ; జుంటితేనె=తియ్యటితేనె; ఒదిగిన=అమరిన, సరిపోయిన; సైపని = మరువని.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. పుట్టు ×
2. మంచి ×
3. ఎక్కు ×
4. పొగడు ×

II. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. కాకతీయుల ...................... మెట్టినవాడు.
2. కండువా లేనిదే ...................... దాటనివాడు.
3. తెలుగు భాషను ...................... యని తెగపొగడి.

4. మల్లెలకు బదులు ....................... వలచినవాడు.

5. చిక్కులెరుగనివాడు .......................... పసివాడు.

III. కింది జంట పదాలను తెలుసుకోండి.

1. ఇల్లువాకిలి
2. ఇరుగుపొరుగు
3. పేరుప్రతిష్టలు
4. తల్లిదండ్రులు

IV. కింది వాటిని జతచేయండి.

| | | |
|---|---|---|
| 1. తిక్కరేగిందంటే | (అ) పేరుకెక్కినవాడు | (    ) |
| 2. పెద్ద గద్దెల నేలి | (ఆ) అదరగొట్టినవాడు | (    ) |
| 3. పంచభక్ష్యాలు తన | (ఇ) డొక్క చీల్చేవాడు | (    ) |
| 4. అఖిల భారతమును | (ఈ) ఎందుకాలిడిన | (    ) |
| 5. ఏ దేశమేగిన | (ఉ) కంచాన వడ్డించ | (    ) |

V. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

గద్దె          ప్రపంచం          మొనగాడు

పొరుగిల్లు          నలుదెసలు          డేరాలు

@KTBS NOT TO BE REPUBLISHED

VI. కింది పదాలకు సూచించినట్లు బహువచనాలు రాయండి.

ఉదా : చుట్టు - చుట్లు

1. చెట్టు -

2. కట్టు -

3. జుట్టు -

4. బొట్టు -

5. మెట్టు -

VII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. తెలుగువాడు దేని కోసం గుటకలేసేవాడు?

2. ఏక భాష కోసం ఏం చేశాడు?

3. తెలుగు భాషను ఏమని పొగడాడు?

4. డేరాలు ఎక్కడ నాటాడు?

5. మంచిమనసు ఎదురైతే ఏం ఇచ్చేవాడు?

VIII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. తెలుగువాడు ఏ వంశాన పుట్టి ఎలా పేరు ప్రఖ్యాతలు గడించాడు?

2. తల్లి భాషకు వేరే ఇల్లుకావాలని ఎలా పాటుపడ్డాడు?

3. తల్లి భాషను ఏమని పొగిడాడు?

4. తెలుగువాడి వేషం, భోజనం ఎటువంటివి?

NOT TO BE REPUBLISHED @KTBS

# 5. విపరీత భక్తి

U2B4P1

- దువ్వూరి రామిరెడ్డి

## కవి పరిచయం :

కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు చాలా గ్రంథాలు రచించారు. వాటిలో 'పండ్ల తోట' సంపుటం నుంచి ఈ పాఠ్యభాగాన్ని తీసుకోబడింది.

శ్రీరామిరెడ్డిగారు నెల్లూరు జిల్లాలోని గూడూరులో క్రీ.శ.1895 నవంబరు నెలలో జన్మించారు. ఇరవై సంవత్సరాల వయస్సులోనే వీరు కావ్యాలు రాయడం మొదలుపెట్టారు. వీరు స్వయంగా కష్టపడి ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్, సంస్కృతం, బెంగాలి, పర్షియన్, ఉర్దూ, తమిళం మొదలైన భాషలలో పాండిత్యం సంపాదించారు. వీరు క్రీ.శ. 1947 సెప్టెంబరులో పరమవదించారు.

ఒక భక్తుడు మక్కా యాత్ర చేస్తున్నాడు. అతను మాటి మాటికీ నమాజు చేస్తూ ఉండేవాడు. తనకంటే గొప్ప భక్తుడు లేడని గర్వపడ్డాడు. అది తెలిసి ఆకాశవాణి అతన్ని మందలించడం ఈ పాఠ్యభాగంలోని ప్రధాన విషయం.

ఒకడు మక్కాయాత్ర యొనరించుచుండి
మాటిమాటికి రెండుమార్లు నమాజు
చేయుచుండెనటంచుం జెప్పంగ వింటి
దైవమార్గమునందుం దనకు నుత్సాహ
మెంత తీవ్రంబో యెఱుగంగవచ్చు
అరికాలిలో ముల్లు విరిగి బాధింప
దానిని వెలిపుచ్చం దలపోయడతండు.



## భావం :

ఒకడు మక్కాయాత్ర చేస్తూ మాటిమాటికీ రెండుసార్లు నమాజు చేస్తూ ఉండేవాడు. అరికాలిలో ముల్లు విరిగి నొప్పి పెడుతున్నప్పటికీ ఆముల్లును తీసుకుందామని కూడా వాడికి తోచదు. దీనినిబట్టి వాడికి దైవ చింతన ఎంతగా ఉందో తెలుసుకోవచ్చు.

© KTBS NOT TO BE REPUBLISHED

కడుకున్జాపల్యంబు ఎడదన్ బీడింపన్
దా నొర్చినదెల్లందన కింపు గొలిపెన్
“ఎవడు నాకంటెను నింతటి శ్రద్ధ
యాత్రగావించె నీ యధ్వంబునందు”
అని గర్వ కూపంబునందు పాంథుండు
పడియె సైతాను ప్రభావంబు వలన.

భావం :

వానికి ఒక పిచ్చి నమ్మకం కూడా ఉండేది. అదేమిటంటే తాను చేసే ప్రతి పనీ మంచిదే అనుకునేవాడు. అంతేకాకుండా, నాకంటే ఎవడు ఇంత శ్రద్ధగా యాత్ర చేశాడు అనుకొని గర్వపడ్డాడు తన అజ్ఞానం వల్ల.

దైవకార్యంబు తలపట్టి యీడ్చి
గట్టు చేర్చకయున్న గర్వమాతనిని
తప్పించియేయుండు ధర్మమార్గంబు
ఆకాశవాణి యిట్లని మందలించె.

భావం :

కాని భగవంతుడు వాడికి కళ్ళు తెరిపించి ఒడ్డున వేశాడు. లేకుంటే వాడి గర్వం వాణ్ణి అధర్మానికి తోసి ఉండేది. అంతలో ఆకాశవాణి ఇలా పలికింది.

ఓ సుస్వభావుండ, ఒకవేళ నీవు
భక్తియొనర్చిన, భగవంతు నెడకు
గొప్పగా కానుకన్ గొనిపోతినంచు
తలపోసి నీలో నందల నిక్కుగొనకు
ప్రతియంచలో వేయి ప్రార్థనల్ సలుపు
దానికంటెను, మేలు దానధర్మముల
పరుని చిత్తము సౌఖ్యపడన్ జేయుటెల్ల.

NOT TO BE REPUBLISHED
©KTBS

భావం :

ఓయీ! బుద్ధిమంతుడా! నీవు భక్తుడివే కావచ్చు. భగవంతుడికి నీ భక్తిని అంతటినీ కానుకగా ఇస్తున్నావని నీలో నీవే గర్వపడవద్దు. నీవు ప్రతి స్థాయిలో వేయి ప్రార్థనలు చేయుటకంటే, తనకున్న దానిలో దానధర్మాలు చేసి ఇతరులకు సహాయం చేయటమే గొప్ప.

కొత్త పదాలు.

| | | | |
|---|---|---|---|
| ఒనరించు | దైవమార్గం | వెలిపుచ్చు | చాపల్యం |
| ఎడద | పీడించు | అధ్వము | కూపం |
| సైతాను | తలపోసి | నిక్కు | |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

ఒనరించు = చేయు; దైవమార్గం = దైవచింతనం; వెలిపుచ్చుట = వెలుపలికితీయు; చాపల్యం=మనసు నిలకడ లేకుండటం; ఎడద=హృదయం; పీడించగా=బాధించగా; అధ్వము=దారి; కూపము=బావి; సైతాను=దయ్యం, తలపోసి=అనుకొని, నిక్కు=గర్వం;

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. కింది వాటిని సరైన పదాలతో నింపండి.

1. చేయుచుండెనటంచున్ ...................... వింటి.
2. అరికాలిలో ముల్లు .................... బాధింప.
3. పడియె సైతాను ................... వలన.
4. గట్టు చేర్చకయున్న .........................
5. పరుని చిత్తము ....................... జేయుటెల్ల.

II. కింది వాటిని జతచేయండి.

| | | |
|---|---|---|
| 1. ఎవడు నాకంటెను | (అ) గొనిపోతినంచు | (   ) |
| 2. తప్పించియేయుండు | (ఆ) సౌఖ్యపడన్ జేయుటెల్ల | (   ) |
| 3. ఆకాశవాణి యిట్లని | (ఇ) ధర్మమార్గంబు | (   ) |
| 4. గొప్పగా కానుకన్ | (ఈ) నింతటి శ్రద్ధ | (   ) |
| 5. పరుని చిత్తము | (ఉ) మందలించె | (   ) |

III. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

పీడించు    దైవమార్గం    వెలిపుచ్చు

చాపల్యం    సైతాను    తలపోయు

IV. కింది మాటలను విడదీసి రాయండి.

1. తలపోయడతండు
2. చేర్చకయున్న
3. దా నొర్చిన
4. భక్తియొనర్చిన

V. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. మక్కాయాత్రకు పోయే భక్తుడు మాటిమాటికి ఏంచేసేవాడు?
2. భక్తుడు ఎందుకు గర్వపడ్డాడు?
3. గర్వం భక్తుడ్ని ఏంచేసియుండేది?

VI. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. విపరీత భక్తి గురించి రాయండి.
2. ఈ గేయంలో కవి ఉద్దేశం ఎమిటో మీ మాటల్లో వివరించండి.
3. ఆకాశవాణి ఏమి పలికింది?

@KTBS NOT TO BE REPUBLISHED

# 1. పెళ్ళి సందడి

B6L7H9

- సత్తెనపల్లి రామ్మోహనరావు

అది పెళ్ళిళ్ళు జరిగే కాలం ఊళ్ళో ఏ వీధిలో విన్నా మంగళవాద్యాల ధ్వనులే వినబడుతున్నాయి. పరమానందయ్యగారికి కూడా పెళ్ళీడుకొచ్చిన ఒక అమ్మాయి ఉంది. తోటి వాళ్ళందరి పెళ్ళిళ్ళు అయిపోతున్నాయి. అమ్మాయికి కూడా సంబంధం చూడమని గురుపత్ని ఎన్నాళ్లుగానో పోరుతూనే ఉంది. చివరకు పరమానందయ్య ఒక మంచి సంబంధం చూసి వచ్చాడు.

'అమ్మాయికి సంబంధం చూశాను. అబ్బాయి వాళ్ళది రామాపురం గ్రామం. కుర్రవాడి రూపురేఖలు బాగున్నాయి. నోటికీ చేతికీ ఎడం లేని సంబంధం. రేపు దశమి సోమవారంనాడు అమ్మాయిని చూసుకోవడానికి వస్తామన్నారు. ఈలోగా నువ్వు అన్నీ సిద్ధం చేసి ఉంచు,' అన్నాడు పరమానందయ్య భార్యతో.

'అలాగే... అలాగే...' అంది ఆవిడ సంతోషంగా. వెంటనే పనిలో మునిగిపోయింది. పిండి వంటలకు కావాల్సిన సరుకులన్నీ తెప్పించింది. లడ్లు, మినపసున్ని వగైరాలన్నీ చేసింది.

NOT TO BE REPUBLISHED @KTBS



“అమ్మగారూ.... అవేమిటండీ? ఘుమఘుమలాడుతున్నాయి” అని అడిగారు శిష్యులు.

“అడిగారూ.... మీచూపులు పాడుగానూ, దిష్టి కళ్ళు” అని గురుపత్ని గొణుక్కుంది. అవి తినేవని చెబితే ఒక్కటీ మిగల్చరని, అవ్వా.... వాటి జోలి మీకెందుకు? అది విషం, గరళంతో సమానం. తినక్కరలేదు, వాసన చూస్తేనే చచ్చిపోతారు, వాటి జోలికి పోకండి. “గురువుగారికి మందులలోకి కావాలంటే తయారుచేశాను” అంది పరమానందయ్యగారి భార్య.

‘అలాగా అమ్మగారూ? విషం అయితే వాటి జోలికి మేమెందుకు పోతాం?’ శిష్యులంతా ఏకకంఠంతో అన్నారు.

పరమానందయ్య భార్య పిండివంటలన్నింటినీ ఒకపెద్ద బిందెలో సర్ది, దానికి గుడ్డ కట్టి అటక మీద పెట్టేసింది.

‘విషం బిందె అటక మీదకు వెళ్ళిపోయిందిరోయ్. ఎలుకలు కనక దాని జోలికి వెళ్ళాయంటే చచ్చూరుకుంటాయి’ అంటూ శిష్యులు నవ్వుకున్నారు.

అ మర్నాడు గురువుగారి భార్య పెళ్ళివారికి పెట్టడానికి బట్టలు కొనాలంది.

‘మన ఊర్లో ఎక్కడ దొరుకుతాయి మంచి బట్టలు. పాలెం పోవాల్సిందే’అన్నాడు పరమానందయ్య.

‘ వెళదాం’ అంది గురుపత్ని.

‘మరి ఇంటి దగ్గర పనులో? ముందు ఇంటికి బూజులు దులిపి శుభ్రం చేసి సున్నం వేయాలి. మనం వెళితే ఆ పనులన్నీ ఎవరు చేస్తారు?’

‘ఉందిగా మీ శిష్య బృందం, వాళ్ళకి చెప్పి వెళదాం.’

‘బాగా గుర్తు చేశావ్’ అంటూ పరమానందయ్య శిష్యులను పిలిచాడు.

‘ఒరేయ్.... మేం పెళ్ళివారికి బట్టలు కొనడానికి పాలెం వెళుతున్నాం. మేం వచ్చేటప్పటికి ఇంటి దగ్గర పనులు పూర్తి చేయండి. ముందు ఇంటికి బూజులు దులిపి, శుభ్రం చేసి, సున్నాలు వేయండి’ అన్నాడు.



©KTBS NOT TO BE REPUBLISHED

'అలాగే గురువుగారూ మీరు చెప్పినట్లే చేస్తాం' అన్నారు శిష్యులు ఎంతో వినయంగా. పరమానందయ్య భార్యను తీసుకొని పొలం వెళ్ళిపోయారు. శిష్యులు కార్యరంగంలోకి దిగారు.

ఒక శిష్యుడు చీపురు పట్టుకొచ్చి ఇల్లు శుభ్రం చేయబోయాడు.

'ఓరి తెలివి తక్కువ దద్దమ్మా.... బూజులు దులిపి శుభ్రం చేసి సున్నాలు వేయవలసింది మనింటికి కాదు. ముందు ఇంటికి, అంటే మన ఎదురింటికన్న మాట' అన్నాడు మరో శిష్యుడు.

'అదేమిటో' అన్నాడు చీపురు తెచ్చిన శిష్యుడు.

' గురువుగారు ఏమని చెప్పారు? ముందు ఇంటికి బూజులు దులిపి శుభ్రం చేసి సున్నం వేయమన్నారు. ముందిల్లు అంటే మన ఇంటికి ఎదురుగా ఉన్న ఇల్లు కదరా బడుద్దాయి. ఆమాత్రం తెలియదూ? ఆ ఎదురు ఇంటికే మనం బూజులు దులిపి శుభ్రం చేసి సున్నాలు వేయాల్సింది'.

'భలే చెప్పావురా! ఎలాగన్నా నువ్వు గొప్ప కుశాగ్రబుద్ధివి' అంటూ మిగతా శిష్యులంతా ఆ శిష్యుడిని తెగ మెచ్చుకున్నారు. తర్వాత అంతా కలిసి చీపుళ్లు, చేటలు సున్నపు డబ్బాలు పుచ్చుకుని ఎదురింటి దగ్గరకు వెళ్ళారు. ఈ హడావుడి అంతా చూసి ఎదురింటివాళ్లు ఆశ్చర్యపోయారు.

'మీ అసాధ్యం కూలా... మా ఇంటి మీదకు దండయాత్రకు వచ్చారేమయ్యా' అని అడిగాడు ఎదురింటాయన.

'దండయాత్ర కాదండీ. మీ ఇంటి బూజులు దులిపి శుభ్రం చేసి సున్నాలు వేద్దామని వచ్చాం. మా ఇంట్లో పెళ్ళి కదా మీ ఇంటికి సున్నం వేయమన్నారు గురువుగారు' అన్నారు శిష్యులు.

'మీ ఇంటి పెళ్ళికి మా ఇంటికి సున్నం వేయడమేమిటి' అంటూ ఆయన తెల్లబోయి నోరెళ్ళబెట్టి చూస్తుంటే, ఆయనను పక్కకు నెట్టేసి ఇల్లు బూజులు దులుపి శుభ్రం చేయడం ప్రారంభించారు శిష్యులు. క్షణాల్లో ఇల్లంతా బాగుచేసి గోడలకు సున్నాలు వేసి ఆ ఇంటిని పెళ్ళివారిల్లుగా చేశారు.

పరమానందయ్య భార్యతో సహా పొలం నుంచి తిరిగొచ్చేసరికి ఎదురిల్లు పెళ్ళివారిల్లుగా కళకళలాడిపోతుండగా పరమానందయ్య గారిల్లు మాత్రం

©KTBS NOT TO BE REPUBLISHED

ఎప్పటిలాగా అయ్యవారి నట్టిల్లులాగానే ఉంది. ఆ దృశ్యం చూసి పరమానందయ్య ఆశ్చర్యపోయాడు.

'ఇదేమిట్రా మనింటికి సున్నం వేయండ్రా అంటే ఆ ఇంటికి వేశారు' అన్నాడు.

'మీరేగా గురువుగారూ ముందు ఇంటికి సున్నం వేయమన్నారు. మళ్ళీ ఇప్పుడు మనింటికి అంటారేమిటి' అన్నారు శిష్యబృందం.

ఈ వరసంతా చూసి గురువుగారి భార్యకు బాగా కోపం వచ్చేసింది. 'మీ దుంపతెగా.... మీ తెలివితేటలు చట్టుబండలుగానూ.... సున్నం అంతా తగలేశారు కదర్రా' అంటూ శిష్యులందర్నీ పేరుపేరునా తిట్టిపోసింది.

పరమానందయ్య కూడా 'ఇహ మీ మొహాలు నాకు చూపకండి' అని శిష్యుల మీద విసుక్కుని పక్కకు వెళ్ళిపోయాడు.

శిష్యులు చిన్నమొహాలు వేసుకుని దొడ్లోకి వెళ్ళిపోయారు. చీకటిపడింది. పరమానందయ్యగారి భార్య కోపంతో ఆ పూట వంట చేయలేదు. చెంగు పరచుకుని వంటింట్లో పడుకొంది. ఎవరికీ భోజనాలు లేవు. అంతా నిద్రలోకి జారుకున్నారు.

అర్ధరాత్రివేళ శిష్యులందరికీ మెలకువ వచ్చింది.

'ఒరేయ్, మనమీద గురువుగారికీ, అమ్మగారికీ ఇద్దరికీ కోపం వచ్చింది. ఎందుకురా ఈ పాడు బతుకులు, చచ్చిపోదాం' అన్నాడు ఒక శిష్యుడు.

'అవునురా గురువుగారి అనుగ్రహం తప్పిపోయిన తర్వాత బ్రతికుండి ఏం లాభం?' అన్నాడు మరో శిష్యుడు.

అంతా కలిసి చచ్చిపోదామనే తీర్మానించుకున్నారు. అయితే ఎలా చావడం అన్న ప్రశ్న ఉదయించింది.

'అమ్మగారు విషం తయారుచేసి బిందెనిండా పెట్టి అటకమీద పెట్టారుగా, ఆ విషం తిని చచ్చిపోదాం' అన్నాడు పెద్దబుద్ధి.

NOT TO BE REPUBLISHED ©KTBS

'ఔనౌను ఆ పని చేద్దాం' అన్నారు మిగతావారు.

అంతా గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లోకి వెళ్ళి లడ్లు, మినపసున్ని ఉండలు ఉన్న బిందె పట్టుకువచ్చారు. దొడ్లో కూర్చుని అంతా వాటిని బొక్కేశారు.

'విషం అయినా... మహా రుచిగా వుందిరా' అని లొట్టలేస్తూ మరీ తిన్నారు.

ప్రొద్దుటినుంచీ పని చేసి చేసి అలసిపోయి రాత్రి అన్నం కూడా తినలేదే, లడ్లు వగైరాలు పట్టించేసరికి అందరికీ కళ్ళు మూతపడి నిద్ర ముంచుకొచ్చింది.

'ఒరేయ్ విషం తలకెక్కింది, నేను చచ్చిపోతున్నాను' అంటూ ఒకడు నిద్రలోకి జారిపోయాడు.

నాకూ తలకెక్కిందిరోయ్ నేనూ చచ్చిపోతున్నాను అంటూ మరొకడు కళ్ళు మూసుకుని గురక ప్రారంభించాడు. ఆ విధంగా అందరూ చచ్చిపోతున్నా మనుకుని ఒకరి తర్వాత మరొకరు నిద్రలోకి జారిపోయారు.

తెల్లవారింది పెళ్ళివారొచ్చేవేళయింది. శిష్యులింకా నిద్రలేవకపోవడం చూసి పరమానందయ్య వారిని లేపబోయాడు.

'మొద్దు నిద్రలు చాలించి లేవండిరా, పెళ్ళివారొచ్చే వేళయింది' అన్నాడు.

'ఇంకెక్కడలేస్తాం గురువుగారూ మేం చచ్చిపోయాంగా' అన్నాడు ఒక శిష్యుడు. పొద్దున్నే ఆ అప్రాచ్యపు మాటలేమిట్రా. చచ్చిపోవడం ఏమిటి?. 'నిజం గురువుగారూ, మీకు అమ్మగారికి ఇద్దరికీ కోపం తెప్పించిన తర్వాత ఇంకా బతికి ఏం ప్రయోజనం అని విషం తిని చచ్చిపోయాం'.

'విషమేమిట్రా అదెక్కడిది?'

'అమ్మగారు చేసి బిందెనిండా పెట్టారుగా ఆ విషం తిని చచ్చిపోయాం'.

ఆ మాటలు వింటూనే పరమానందయ్య భార్య ఉలిక్కిపడింది.

'ఓరి మీ తలపండ్లు పగలా. పెళ్ళికోసమని రెక్కలు ముక్కలు చేసుకుని చేశాను. ఆ లడ్లూ, మినపసున్ని ఉండలూ అన్ని తినేశారా?' అని అరుస్తూ తిట్టడం మొదలుపెట్టింది.

'అవి విషం కాదా? లడ్లూ మినపసున్ని ఉండలా అమ్మగారూ! బలే బాగున్నాయి.' అంటూ శిష్యులు లొట్టలేస్తూ, మరీ మెచ్చుకున్నారు. గురుపత్ని అరుస్తూనే ఉంది. ఇంతలో పెళ్ళివారి బండొచ్చి ఇంటిముందు ఆగింది.

'పెళ్ళివారొచ్చారు.... పెళ్ళివారొచ్చారు' అంటూ కంగారుగా గుమ్మం దాటబోయిన పరమానందయ్య కాళ్ళకు పంచె అడ్డం పడింది. బొక్కబోర్లా ముందుకు పడిపోయాడు. శిష్యులు గొల్లుమంటూ అరుస్తూ ఏడుస్తూ గురువుగారిని లేవదీయబోయారు.

ఈ హడావుడి అంతా చూస్తూ తెల్లబోయిన పెళ్ళివారు శకునం బాగాలేదని ఇంట్లోకి రాకుండానే బయటవాళ్ళు బయటనుంచే వచ్చిన దారినే తిరిగి వెళ్ళిపోయారు.

కొత్త పదాలు :

| | | | | |
|---|---|---|---|---|
| ధ్వనులు | ఎడం | మినపసున్ని | వొగ్గెరాలు | తలపండ్లు |
| గరళం | బడుద్దాయి | తెల్లబోవుట | | చట్టుబండలు |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

సంబంధం = కలయిక, బంధుత్వం; ఘుమఘుమలు = సువాసనలు; గరళం= విషం; దృశ్యం= కంటితో చూడబడేది; నట్టిల్లు = మధ్య ఇల్లు; బొక్కేశారు = తినేశారు; ఉలిక్కిపడు = జడుసుకొను; మొద్దునిద్ర = వళ్ళు మరచి నిద్రపోవడం; తలపండ్లు = తలలు.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను నింపండి.

1. ఊళ్ళో ఏ వీధిలో విన్నా ............. వినబడుతున్నాయి.
2. నోటికి ............. లేని సంబంధం.
3. పిండివంటల బిందెలు ............... మీద పెట్టేసింది.
4. లడ్లు, వొగ్గెరాలు పట్టించి ................. ముంచుకొచ్చింది.

II. కింది మాటలకు పర్యాయ పదాలు తెలుసుకోండి.

1. భార్య - సతి, పత్ని, ఇల్లాలు, గృహిణి.
2. కన్ను - నేత్రము, నయనం
3. కాళ్ళు - పాదాలు, చరణాలు.
4. కుమార్తె - కొమరిత, కూతురు.
5. చావు - మరణం, మృతి కాలం
6. ఊరు - గ్రామము, పల్లె, వూరు.
7. గురువు - ఉపాధ్యాయుడు, తండ్రి.
8. గౌరవం - మర్యాద, బరువు.
9. పదార్థం - పదాల అర్థము, వస్తువు.
10. ప్రాణం - ఉసురు, ఇష్టం

III. కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారో వివరించండి.

1. 'అడిగారూ... మీ చూపులు పాడుగానూ..... దిష్టికళ్ళు'
2. 'ఉందిగా మీ శిష్యబృందం వాళ్ళకి చెప్పి వెళదాం'
3. 'ఇహ మీ మొహాలు నాకు చూపకండి'
4. 'ప్రొద్దున్నే ఆ అప్రాచ్యపు మాటలేమిట్రా.?'

NOT TO BE REPUBLISHED ©KTBS

IV. బహుళైచ్ఛిక ప్రశ్నలు.

1. అమ్మగారు ............... తయారుచేసి అటక మీద పెట్టారు.

(గారెలు, బూరెలు, విషం, ఫలహారాలు)

2. తెల్లవారింది ................. వచ్చే వేళయింది.

(పట్నంవాళ్ళు, పల్లెవాళ్ళు, పెళ్ళివాళ్ళు, పక్కింటివాళ్ళు)

V. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యాలలో జవాబులు రాయండి.

1. పరమానందయ్య చూచిన పెళ్ళి సంబంధం ఎలాంటిది?
2. పరమానందయ్య ఎవరింటికి సున్నం వెయ్యమన్నారు?
3. పరమానందయ్య శిష్యులను ఎలా విసుక్కున్నారు?
4. గురువుగారి కోపం చూసి, శిష్యులు ఏ నిర్ణయం తీసుకున్నారు?

VI. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. పరమానందయ్య దంపతులు శిష్యులకు ఏమని చెప్పి పాలెంకు వెళ్ళినారు?
2. గురువుగారి మాటలను శిష్యులు అర్థం చేసుకున్న రీతి నాలుగు వాక్యాలలో రాయండి.

©KTBS NOT TO BE REPUBLISHED

# 2. వాల్మీకి

R2D9D4

మన దేశంలో సంస్కృతంలో ఆది కవిగా ప్రసిద్ధి పొందినవాడు వాల్మీకి మహర్షి. ఇతని అసలు పేరు రత్నాకరుడు. ఈయన రచించిన మహాకావ్యమే రామాయణం.

రత్నాకరుడు మొదట వేటగాడుగానూ, బందిపోటుగానూ జీవనం సాగించేవాడు. అంతేకాకుండా, అడవి మార్గంలో వెళ్ళే బాటసారుల వద్ద ఉన్న ధనాన్ని కూడా దోచుకునేవాడు.

ఒకరోజు రత్నాకరుడు అడవిలో దొరికిన వాటితో పెందలాడే ఇంటికి చేరుకొన్నాడు. వెంటనే అతని భార్య 'ఇంతలోనే తిరిగొచ్చారేమిటి? ఇంకా ఏమైనా దొరుకుతాయేమో చూడకూడదా?' అని అంది. దానికి రత్నాకరుడు ఏమైతేనేం? రేపు చూడు! నా తడాఖా! ఎంత పట్టుకొస్తానో అంటూ గబగబా బయటికి వెళ్ళిపోయాడు.

ఒకరోజు సప్తఋషులు ఆ మార్గంలో రావడం రత్నాకరుడు చూశాడు. వాళ్ళని అడ్డగించి, ఆగండి! ఆగండి! మీకు మీ ప్రాణాల మీద ఆశ ఉంటే మీ వద్ద ఉన్న సొమ్మంతా ఇచ్చేయండి అంటూ గద్దించాడు.' అయ్యా! మేం తపస్సు చేసుకొనే మునులం, మావద్ద ఏముంటుంది నాయనా? పొట్టపోసుకోవడానికి ఇలాంటి పాపకార్యాలు చేస్తున్నావే. ఒక విషయం అడుగుతాను! సమాధానం చెబుతావా? అన్నాడు వాళ్ళలో ఓ ఋషి.

'అదేదో అడిగి చావు! నీలాంటివాళ్ళు దాపరిస్తే నేను నాపెళ్ళాం బిడ్డల్ని ఎలా పోషిస్తాను? అన్నాడు వేటగాడు. ఈ పాపకార్యాలు చేస్తూ నీ భార్యాబిడ్డల్ని పోషిస్తున్నావు గదా! నీవు సంపాదించిన పాపంలో వాళ్ళుకూడా భాగం స్వీకరిస్తారా?' అని అన్నాడు ఆ ఋషి. 'నిస్సంశయంగా పంచుకుంటారు' అన్నాడు రత్నాకరుడు. 'అయితే ఇప్పుడే వెళ్ళి ఈ విషయం వాళ్ళనడిగి మాకు చెప్పు. అంతవరకు మేము ఇక్కడే ఉంటాం' అన్నారు ఆ ఋషులు. అయితే ఇక్కడే ఉండండి! మీ మాటల మీద నమ్మకంతో వెళ్ళిపోతున్నాను' అంటూ ఆ కిరాతకుడు గబగబా తన గుడిసెలోకి వెళ్ళి భార్యాబిడ్డలతో....... 'ఏమే! నేను దారిదోపిడీ చేసి తెచ్చేవన్నింటినీ తీసుకుంటున్నారు కదా! మరి నా పాపంలో కూడా భాగం పంచుకుంటారా! అని అన్నాడు. ఆం! అదెలా సాధ్యం? నువ్వు చేసే పాపం నీకే చెందుతుందిగానీ, మేమెలా భాగం పంచుకుంటాం? అసలు మీ పాపాల్ని మేమెందుకు పంచుకోవాలి? అని అంది రత్నాకరుని భార్య.

© KTBS NOT TO BE REPUBLISHED

భార్య మాటలు విన్న కిరాతకునికి పైప్రాణం పైనే పోయింది. 'ఓరి దేవుడా! మరి భార్య ఏమిటి? బిడ్డలేమిటి? పాపం అంతా నాకే తగులుతుందా!' అని దగ్ధ హృదయంతో ఋషుల దగ్గరికి వచ్చాడు.



అతనినిచూసిన ఆ ఋషులు, నీ భార్యాబిడ్డలేవున్నారు? అని అడిగారు.'స్వామీ! నేను మహాపాపిని! మీరే నన్ను కాపాడాలి' అంటూ జరిగిన విషయాలను వివరించి, వారి పాదాల మీద పడ్డాడు రత్నాకరుడు.

కిరాతకునిలోని బాధను చూసి 'బాధపడకు నాయనా! అదిగో! ఆ చెట్టుకింద కూర్చొని 'మ, రా' అంటూ తన్మయత్వంతో జపం చేయి. అన్య విషయాలు ఏవీ ఆలోచించకు! మేం తిరిగి వచ్చేవరకు 'మ,రా' మంత్రం స్మరిస్తూనే ఉండు. భగవంతుడు నిన్ను ఆశీర్వదిస్తాడు' అని తెలియజేసి వెళ్ళిపోయారు.

ఆ క్షణం నుండే కిరాతకుడు ఒక చెట్టు నీడన కూర్చొని 'మ,రా' మంత్రాన్ని జపించడం మొదలుపెట్టాడు. ఆ మంత్రమే 'రామ' అనే తారక మంత్రమైంది. రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచినా అతడు కూర్చున్న స్థానం నుండి లేవనేలేదు. 'మ.రా' మంత్రాన్ని జపించడమూ మానలేదు. క్రమంగా అతని చుట్టూ ఒక వల్మీకం (పుట్ట) ఉద్భవించి అతణ్ణి పూర్తిగా ఆవరించుకొంది.

చివరికి ఒకరోజు సప్త ఋషులు అక్కడికి తిరిగి రానే వచ్చారు. పుట్టలో కూరుకుపోయిన అతణ్ణి 'నాయనా వాల్మీకి! పుట్టనుంచి బయటికి రా!' అని ఎలుగెత్తి పిలిచారు. అప్పుడతడు దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్న ఋషి రూపంతో ఆ వల్మీకం నుంచి బయటికి వచ్చాడు.

'వల్మీకి' అంటే 'పుట్ట' అని అర్థం. నీవు వాల్మీకి ఋషిగా ఈ భూమండలమంతటా ప్రసిద్ధి పొందుతావు అని ఆశీర్వదించారు. తీవ్ర తపోసాధనలు సాగించి అమిత తేజస్విగా ప్రకాశించాడు వాల్మీకి మహర్షి. ఆ అడవిలో ఉన్న ఋషులందరూ ఆయన మీద ఎంతో భక్తి శ్రద్ధలు చూపేవారు. అప్పుడప్పుడు సత్సంగం కోసం అక్కడికి వచ్చేవారు.

కొన్ని సంవత్సరాల తరువాత ఒకరోజు నారద మహర్షి వాల్మీకి ఆశ్రమానికి విచ్చేశాడు. విచ్చేసిన నారద మహర్షిని 'మీ రాకతో ఈ ఆశ్రమం పావనమైంది. దయచేయండి' అని స్వాగతించి ఆయనకు తగిన ఉపచారాలు చేశాడు. త్రిలోక సంచారి అయిన నారదునితో మిమ్మల్ని ఒక విషయం అడగదల్చుకున్నాను స్వామీ!. 'మానవులందరిలోనూ సర్వశ్రేష్ఠుడూ ఆదర్శప్రాయుడైన వ్యక్తి ఎవరో దయతో తెలుపండ'ని వాల్మీకి విన్నవించుకున్నాడు.

మంచి ప్రశ్నే అడిగావు. ప్రస్తుతం అయోధ్యను పరిపాలిస్తున్న శ్రీ రామచంద్రుడు మానవులందరిలో ఆదర్శప్రాయుడు. ఆ రామ చరితాన్నే చెబుతాను. శ్రద్ధగా విను! అని నారద మహర్షి శ్రీరామ చరితాన్ని వివరించాడు. రామచరితను వింటూ ఆహా! ఎంత అద్భుతమైన చరిత్ర! దీనిని వినిపించిన మీకు ఎలా ధన్యవాదాలు అర్పించుకోవాలో తెలియడం లేదని నారదులవారి పాదాలమీద పడ్డాడు. శ్రీరామ చరిత్ర వాల్మీకి హృదయంలో అలాగే హత్తుకుపోయింది. రామ గాథ అతనికి ఎంతగా నచ్చిందో చెప్పడానికి మాటలు చాలవు.

వాల్మీకి ఆశ్రమం 'తమసా' నదికి సమీపంలో ఉంది. ఎప్పటిలాగే ఒకరోజు ఉదయం ఆయన స్నానం చేయటానికి ఒక శిష్యుని వెంటబెట్టుకుని బయలుదేరాడు. దారి మధ్యలో ఒక చెట్టుపై చక్రవాక పక్షుల జంట ఆనందంతో ప్రేమలో ఉండడం గమనించాడు. అదే సమయానికి ఒక వేటగాడు ఆ రెండు పక్షులలో మగ పక్షిని బాణంతో కొట్టాడు. అది కింద పడి గిలగిలా కొట్టుకోవడం చూసి ఆడపక్షి ఏకధాటిగా విలపించసాగింది. వేటగాడు తాను చంపిన పక్షిని

©KTBS
NOT TO BE REPUBLISHED

తీసుకుపోవడానికి వచ్చాడు. కోపంతో వాల్మీకి 'ఇదేమి ఘోరం! పాపిష్టివాడా పాషాణహృదయుడివై ఇలా పక్షిని చంపేశావే. నువ్వేం బాగుపడతావ్? అంటూ తన శోకాన్ని తట్టుకోలేక ఛందోబద్ధంగా తన నోటినుంచి వెలువడ్డ మాటలే శ్లోకంగా మారి ప్రపంచంలోనే మొదటి సంస్కృత శ్లోకంగా పరిణమించింది.

ఆరోజే సృష్టికర్తయైన బ్రహ్మదేవుడు వాల్మీకి ఆశ్రమానికి రావడం, బ్రహ్మదేవులకు శుభ స్వాగతం కోరడం, వాల్మీకి! యశస్వీభవ! అని ఆశీర్వదించడం లాంటివి చకచకా జరిగిపోయాయి. దేవదేవా! అయితే నేను ఏం చేయాలో సెలవివ్వండి అని బ్రహ్మదేవుణ్ణి వేడుకున్నాడు వాల్మీకి. నాయనా శ్రీరామ చరితం నారదుని ద్వారా విన్నావు కదా! ఆ కథను నీవు శ్లోకాలుగా రాసి కీర్తించాలి. శ్రీరామ కథను నీవు రాయడానికి పూనుకున్న మరుక్షణం నుంచి రామకథ మొదలు నుంచి చివరి వరకు నీకళ్లముందే జరిగినట్లు చూడగలవు. ఆ దృశ్యాలను శ్లోకాలుగా రాసుకుంటూ వెళ్ళమని చెప్పి బ్రహ్మదేవుడు అంతర్ధానమయ్యాడు.

ఆరోజునుండి వాల్మీకి ధ్యానయోగ స్థితుడయ్యాడు. ఆ యోగస్థితిలో రామాయణంలోని ప్రతిసంఘటన కళ్లముందు జరిగినట్లు కనిపిస్తూ ఉంది. వాల్మీకి తన దివ్య దృష్టితో చూసిన దృశ్యాలన్నింటిని శ్లోకాలలో రాస్తూ గానం చేయసాగాడు. ఆ శ్లోకాలను లయబద్ధంగా గానం చేయడం విని, ఆశ్రమవాసులు ఇతర ఋషులు ఆస్వాదిస్తూ పరమానందభరితులయ్యారు. వాల్మీకి రచించిన రామాయణం భూమ్యాకాశాలు ఉండేవరకు ఆదికావ్యమై చిరస్థాయిగా ప్రసిద్ధిపొందుగాక! అని బ్రహ్మదేవుడు కీర్తించాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| బందిపోటు | స్మరించు | వల్మీకం | ఉద్భవించు |
| తేజస్సు | చక్రవాకం | బాటసారి | పాషాణం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

ప్రసిద్ధి=బాగా పేరు పొందిన; బాటసారి=కాలినడకన పోయేవారు; స్వీకరించు = తీసుకొను; కిరాతకుడు = చెడ్డవాడు, వేటగాడు; ఉచ్చరించు=పలుకు, మాట్లాడు; తీవ్ర తపోసాధనలు=కఠోరంగా తపస్సు చేసేవారు; పావనమైంది=తరించింది; పారవశ్యం=మైమరిచిపోవు; సృష్టికర్త=బ్రహ్మదేవుడు; చిరస్థాయి=కలకాలం; పాషాణం = విషం.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను పూర్తి చేయండి.

1. ఒకరోజు .............. ఆ మార్గంలో రావడం చూశాడు.
2. పొట్టకోసం ................. కార్యాలు చేస్తున్నావే.
3. చెట్టుకింద కూర్చొని ................. తన్మయత్వంతో జపంచేయి.
4. ఒకరోజు వాల్మీకి ఆశ్రమానికి ..................... మహర్షి విచ్చేశారు.
5. ఆ కథను నీవు .................. రాసి కీర్తించాలి.
6. వాల్మీకి ఆశ్రమం .................. నదికి సమీపంలో వుంది.

II. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

ఉదా : స్వీకారం × తిరస్కారం

1. నమ్మకం ×
2. ఆశీర్వదించు ×
3. స్వాగతం ×
4. శ్రద్ధ ×
5. కీర్తి ×
6. దృశ్యం ×

@KTBS
NOT TO BE REPUBLISHED

III. కింది మాటలకు పర్యాయ పదాలు రాయండి.

1. మహర్షి
2. ఉచ్చరించు
3. ప్రకాశించు
4. ఆశ్రమం
5. శ్లోకం
6. దృష్టి

IV. కింది పదాలకు బహువచనాలు రాయండి.

ఉదా : మార్గం - మార్గాలు

1. వేటగాడు -

2. పుట్ట -

3. శిష్యుడు -

4. ముని -

5. మహర్షి -

6. శ్లోకం -

V. వీటికి వ్యుత్పత్త్యర్థాలను తెలుసుకోండి.

1. కిరాతకుడు - ఈకలను ధరించి అడవిలో నివసించేవాడు. (వేటగాడు)

2. ముని - మౌన వ్రతం చేసేవాడు (ఋషి)

3. రామాయణం - రాముని చరిత్ర తెలిపే కావ్యం.

4. హృదయం - హరింపబడునది. (గుండె)

VI. కింది మాటలకు సమానార్థక పదాలు తెలుసుకోండి.

1. ఆశ్రమం - మఠం, పర్ణశాల.

2. కిరాతుడు - దుర్మార్గుడు, బోయవాడు.

3. ఘోరం - భీకరం, విషం.

4. మార్గం - తోవ, ఉపాయం.

©KTBS NOT TO BE REPUBLISHED

VII. కింది ప్రకృతి వికృతులను తెలుసుకోండి.

1. అటవి - అడవి
2. కీర్తి - కీరితి
3. పక్షి - పక్కి
4. ప్రాణం - పానం
5. హృదయం - ఎద

VIII. కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారో తెలియజేయండి.

1. ఇంతలోనే తిరిగి వచ్చావేమిటి?
2. అయ్యా! మేం తప్పస్సు చేసేవాళ్లం.
3. నీవు సంపాదించిన పాపంలో వాళ్ళుకూడా భాగం స్వీకరిస్తారా?
4. నా పాపంలో భాగం తీసుకుంటావు కదా!
5. మీ రాకతో ఈ ఆశ్రమం పావనమైంది.

IX. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

మహాకావ్యం పెందలాడే మార్గం నిస్సంశయం

మంత్రం ఆశీర్వాదం తేజస్సు

X. కింది వాటికి పర్యాయ పదాలు తెలుసుకోండి.

1. అడవి - వనము, విపినం. అటవి, అరణ్యం.
2. ఆకాశం - గగనం, మిన్ను, దీవి, నింగి, అంబరం.
3. ఋషి - ముని, సంయమి.
4. కుటీరం - పర్ణశాల, పూరిళ్లు, గృహం.

NOT TO BE REPUBLISHED @KTBS

XI. కింది సమాసాలను తెలుసుకోండి.

1. సప్త ఋషులు - ఏడుగురు ఋషులు - ద్విగు సమాసం.
2. పాపకార్యాలు - పాపమైన కార్యలు- విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.
3. భార్యాభర్తలు - భార్యయును భర్తయును ద్వంద్వ సమాసం.
4. భూమ్యాకాశాలు - భూమియును ఆకాశమును ద్వంద్వ సమాసం.

XII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. వాల్మీకి అసలు పేరేమిటి?
2. వాల్మీకి దారి మధ్యలో దేన్ని గమనించాడు?
3. ఎవరి రాకతో ఆశ్రమం పావనం అయ్యింది?
4. వల్మీకం అనగానేమి?
5. భార్య మాటలు విన్న కిరాతకుడి మనస్సు ఏమయ్యింది?
6. సంస్కృతంలో ఆది కవిగా ప్రసిద్ధి చెందినది ఎవరు?

XIII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. మొదటి సంస్కృత శ్లోకంగా పరిణమించిన సందర్భం రాయండి.
2. సప్తఋషులు అన్న మాటకు కిరాతకుడిలో వచ్చిన మార్పును నాలుగు వాక్యాలలో రాయండి.
3. మహర్షులు కిరాతకునికి తెల్పిన మంత్రం ఏమిటి? అతను ఆ మంత్రాన్ని ఎలా స్మరించాడు?
4. త్రిలోక సంచారిని వాల్మీకి అడిగిన విషయం ఏమిటి?
5. బ్రహ్మదేవుడు వాల్మీకికి ఏమని చెప్పి మాయమయ్యాడు?

NOT TO BE REPUBLISHED ©KTBS

# 3. విరామ చిహ్నాలు

K3A6V8

మనం చదివేటప్పుడు, రాసేటప్పుడు విషయం సులభంగా అర్థం కావడానికి, వాక్యాల మధ్యగాని, చివరగాని కొద్దిసేపు ఆపుతూ ఉంటాం. ఆవిధంగా ఆపటాన్నే విరామం అని అంటాం. విరామం అంటే 'విశ్రాంతి' లేక 'ఆగటం' అని అర్థం.

వివిధ రకాలైన విరామాలను సూచించే చిహ్నాలనే విరామచిహ్నాలు అని అంటారు. 'చిహ్నం' అంటే 'గుర్తు' అని అర్థం. విషయం సులభంగా అర్థం చేసుకోవడానికి మనం రకరకాల విరామ చిహ్నాలను రాసేటప్పుడు ఉపయోగిస్తుంటాం అని ఇంతకుముందే చెప్పుకున్నాం. ప్రస్తుతం మనం ఆ విరామ చిహ్నాల గురించి తెలుసుకొందాం.

1. పూర్ణ విరామం (Full stop) :

వాక్యం ముగింపు సూచించడానికి మనం ఉపయోగించే (.) ఈ గుర్తును పూర్ణవిరామం అని అంటాం. దీనినే ఇంగ్లీషులో ఫుల్ స్టాప్ అంటాం.

ఉదా : 1. తాజ్ మహల్ ఒక అద్భుత కట్టడం.

2. షాజహాన్ భార్య పేరు ముంతాజ్ బేగం.

అభ్యాసం : కింది పేరాను చదివి, తగిన చోట్ల పూర్ణ విరామాన్ని ఉంచండి.

తాజ్ మహల్‌ను మొగల్ చక్రవర్తి షాజహాన్ కట్టించాడు ఇది ఆగ్రా సమీపంలో యమునానదీ తీరాన నిర్మింపబడింది తాజ్‌మహల్ చుట్టూ అందమైన పూలతోటలు ఉన్నాయి దీని నిర్మాణానికి 21 సంవత్సరాలు పట్టింది 20 వేల మంది కార్మికులు రాత్రింబవళ్ళు శ్రమించి దీనిని రూపొందించారు ఇది స్వచ్ఛమైన పాలరాతితో నిర్మింపబడింది పౌర్ణమి నాటి రాత్రి దీని అందం చూసేందుకు రెండు కళ్ళూ చాలవు ప్రపంచ ఏడు వింతలలో తాజ్‌మహల్ ఒకటి.

2. అర్థవిరామం లేదా అల్పవిరామం (Comma) :

ఒక విషయాన్ని బాగా అర్థం చేసుకోవడానికి చాలా కొద్దిసేపు మాత్రం నిలపాల్సిన చోట ఉపయోగించే (,) ఈ గుర్తును అర్థ విరామం లేదా అల్ప విరామం అంటాం. దీనిని ఇంగ్లీషులో 'కామ' అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

ఈ గుర్తును సామాన్యంగా వాక్యంలోని ఒకే వరుసగా ఉన్న పదాలను, ఉప వాక్యాలను విడదీయడానికి ఉపయోగిస్తారు.

ఉదా : 1. ఇంగ్లాండు, ఫ్రాన్సు, ఇటలీ ఒకే కూటమిగా ఏర్పడ్డాయి.

2. భూముల్ని, డబ్బును, బంధువుల్ని, మిత్రుల్నే కాకుండా, రాజు పేరు ప్రఖ్యాతలను కూడా కోల్పోయాడు.

3. ఉష బడికి వెళ్లి, తరగతిలో కూర్చొని, పుస్తకం తెరచి శ్రద్ధగా చదువుతోంది.

అభ్యాసం : తగిన చోట్ల అల్పవిరామ గుర్తును ఉంచండి.

1. కథ కంచికి మనమింటికి.
2. సరుగు చెట్లు ఇసుక భూముల్లో నదీతీర ప్రాంతాల్లో బాగా పెరుగుతాయి.
3. మా ఊళ్ళో మిద్దెలు మేడలు పెంకుటిళ్ళు పూరిళ్ళు కూడా ఉన్నాయి.
4. చదివేది రామాయణం కట్టేది దేవాలయం.

3. సెమికోలన్ (Semicolon) :

విషయావగాహన కోసం అల్పవిరామం కంటే ఎక్కువ సేపు నిలపాల్సిన చోట ఉపయోగించే (;) ఈ గుర్తును సెమికోలన్ అంటారు. ఇది తెలుగులో చాలా అరుదుగా కనిపిస్తుంది.

ఉదా : 1. అతను సాహసవంతుడు, విశాలహృదయుడు; మనమందరం అతడిని గౌరవించాలి.

2. గాంధీజీ అహింసా ప్రియుడు, జాతిపిత; మనందరికీ ఆదర్శవంతుడు.

అభ్యాసం : తగిన చోట్ల సెమికోలన్ ఉంచండి.

1. రవీంద్రుడు మహాకవి, మానవతావాది భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచమంతటా చాటిన విశ్వకవి.
2. నీతి నిజాయితీలు, క్రమశిక్షణ ప్రతి వ్యక్తికీ ఆభరణాలు జీవితంలో ఉన్నత శిఖరాలు అందించడానికి తోడ్పడతాయి.

4. కోలన్ (Colon) :

విషయావగాహన కోసం సెమికోలన్‌కంటే ఎక్కువ సేపు నిపాల్సిన చోట ఉపయోగించే (:) ఈ గుర్తును కోలన్ అంటారు.

ఇది తెలుగులో సామాన్య ఆంగ్ల సాంప్రదాయం ప్రకారం ఈగుర్తు తర్వాత డ్యాషును ఉంచి (:-) ఇలా చూపుతారు.

© KTBS NOT TO BE REPUBLISHED

5. ప్రశ్నార్థకం (Note of Interrogation) :

ఇతరులను ప్రశ్నించేటప్పుడు వాక్యాంతంలో ఫుల్ స్టాప్‌కు బదులుగా ఉపయోగించే (?) ఈ గుర్తునే 'ప్రశ్నార్థకం' అంటాం.

6. ఆశ్చర్యార్థకం (Note of Exclamation) :

పదాల చివర, వాక్యాల చివర విషయావగాహన కోసం ఉపయోగించే (!) ఈ గుర్తునే 'ఆశ్చర్యార్థకం' అంటాం. సామాన్యంగా ఈ గుర్తు సంతాపం, ఆశీస్సు, శాపం, సంబోధన, వ్యథ, ఆశ్చర్యం వంటి అర్థాలు గల పదాలు, వాక్యాల చివర మాత్రమే వస్తుంది.

7. ఉద్ధరణ చిహ్నాలు (Inverted Commas) :

ఇతరులు చెప్పిన మాటలను, ఉదాహరించిన వాక్యాలను సూచించడానికి ఉపయోగించే (" ") ఈ గుర్తులనే ఉద్ధరణ చిహ్నాలు లేదా విలోమితాల్ప విరామాలు అంటాం. అంటే పంక్తి పైన ఉద్ధృతాంశానికి పూర్వపరాలలో విలోమితాలైన ఒకటి లేదా రెండు అల్ప విరామాలు ఉంటాయి.

ఉదా : 1. ఆంధ్రప్రదేశ్ "భారతదేశ ధాన్యాగారం" గా పేరు తెచ్చుకుంది.

2. "స్వాతంత్ర్యం నాజన్మహక్కు" అని తిలక్ గర్జించాడు.

ఇవే కాకుండా కుండలీకరణం లాంటి విరామ చిహ్నాన్ని కూడా మనం ఉపయోగిస్తున్నాం. అయితే తెలుగులో ప్రధానమైన విరామ చిహ్నాలు రెండే రెండు. (1) బిందువు లేదా చుక్క అంటే పూర్ణ విరామం (2) కామా, లేదా అల్పవిరామం.

## అభ్యాసాలు

* ఉపాధ్యాయులకు సూచనలు:

1. విద్యార్థులచేత ముందుగా బిందువు, కామా లాంటి విరామ చిహ్నాలను పాటించకుండా, ఆపకుండా, కొన్ని వాక్యాలు వరుసగా చదివించాలి.
2. విద్యార్థులు చదివిన వాక్యాలను విరామ చిహ్నాలను పాటిస్తూ చదివి విద్యార్థులను జాగ్రత్తగా గమనించమని చెప్పాలి.
3. పిల్లలు గమనించిన అంశాలేమిటో పిల్లలచేతే రాబట్టించాలి.
4. విరామ చిహ్నాల ఆవశ్యకతను సోదాహరణంగా వివరించాలి.
5. వీటైనన్ని అభ్యాసాలను ఉపాధ్యాయులే చేయించాలి.

© KTBS NOT TO BE REPUBLISHED

# 4. దుర్గాబాయి దేశ్‌ముఖ్

Q8D3H2

అది ఒక మహాసభ. ఆ వేదిక మీద మహాత్మాగాంధీగారు ఉపన్యసిస్తున్నారు. వేదిక చూట్టూ ఇసుకవేస్తే రాలనంత జనం. వారిలో ఒక పదేళ్ళ బాలిక ఖద్దరు టోపీని చేతిలో దొన్నెలా పట్టుకుని ఆ జనంలో సందు చేసుకుంటూ విరాళాలు పోగుచేస్తోంది. ఆ బాలిక చేతుల్లోని టోపీ డబ్బుతో నిండిపోయింది. తర్వాత ఆమె వేదిక మీదకు వెళ్ళి ఆ డబ్బును గాంధీగారికి అందజేసింది. ఆయన దానిని అందుకుని చిరునవ్వుతో నీ చేతులుకున్న బంగారుగాజులు కూడా ఇస్తావా పాపా! అని అడిగారు. ఆమె ఏమాత్రం సంకోచించకుండా వెంటనే తన చేతులుకున్న బంగారు గాజులను తీసి గాంధీగారి చేతుల్లో పెట్టింది. ఆమె చొరవకు అందరూ అశ్చర్యపోయారు. పిల్లలూ ! ఆమె ఎవరో కాదు ఆమే మన దుర్గాబాయ్ దేశ్‌ముఖ్.

© TSTBS NOT TO BE REPUBLISHED



దుర్గాబాయి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రిలో 1909 జూలై 15వ తేదీన కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు జన్మించింది. ఆమె ఎంతో అల్లారుముద్దుగా పెరిగింది. చిన్నప్పటినుంచీ దుర్గాబాయి చాలా అల్లరిపిల్ల. అంత చిన్న వయస్సులోనే తన అల్లరితోపాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని సంపాదించింది. ముఖ్యంగా ముగ్గులు పెట్టడంలోనూ, పూలజడలు అల్లడంలోనూ దుర్గాబాయి మంచి నేర్పరి.

దుర్గాబాయి పసితనంలోనే బాపూజీ బోధనలచేత ఆకర్షింపబడి, ఆయన చూపిన బాటలో నడిచింది. విదేశీ భాష అయిన ఇంగ్లీషు నేర్చుకోవడం ఇష్టం లేక ఆమె ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం మానేసింది. మిల్లు బట్టలను అగ్నికి ఆహుతి చేసి పాఠశాలను నెలకొల్పింది. చిన్నారి పంతులమ్మగా తానే దానిని నిర్వహించింది. అప్పటికి ఆమె వయస్సు పన్నెండేళ్ళు మాత్రమే.

క్రీ. శ. 1923 నాటి కాకినాడ కాంగ్రెస్ మహాసభల నిర్వహణలో వాలంటీర్ల అవసరాన్ని ముందుగానే ఊహించి తన పాఠశాలలో సుమారు 600 మందికి హిందీ భాషలో శిక్షణ ఇచ్చింది. అక్కడ ఏర్పాటు చేసిన ఖాదీ ప్రదర్శనలో ప్రవేశ ద్వారం దగ్గర టికెట్టు చింపే బాధ్యతను చేపట్టింది. తెల్లటి దుస్తులు ధరించిన ఒక వ్యక్తి చకచక ముందుకు వచ్చి అట్లాగే లోపలికి వెళ్ళబోయాడు. టికెట్.... టికెట్.... అంటూ చేతిని అడ్డంగా సాచింది దుర్గాబాయి. అంతలో ఒక నాయకుడు కలుగజేసుకుని మంచిదానివేలే అమ్మాయ్! ఆయన ఎవరనుకున్నావ్? జవహర్ లాల్ నెహ్రూ! ఆయన్నే లోపలికి పోనివ్వవా అని మందలించాడు. ఆయనెవరో నాకు తెలుసు. కాని ఎవరైనా సరే టికెట్టు కొనుక్కోవలసిందే అని అంది దుర్గాబాయి. దేశానికి కావాల్సింది నీవంటివాళ్ళేనమ్మా అంటూ నెహ్రూగారు దుర్గాబాయి ధైర్యాన్ని మెచ్చుకున్నారు. రెండు అణాలు పెట్టి టికెట్ కొన్న తర్వాత లోపలికి అడుగుపెట్టారు నెహ్రూగారు.

దుర్గాబాయికి చిన్న వయస్సులోనే వివాహం అయ్యింది. భర్త ఆరోగ్యం సరిగా లేనందున వైద్యం కోసం ఆమె మద్రాసు చేరింది. భర్త సుబ్బారావుకు వైద్యం చేయిస్తూ వేళకు ఆహారం, ఔషధాలు ఇవ్వడంతోపాటు తీరిక సమయాలలో చుట్టుప్రక్కల ఉన్న స్త్రీలకు తెలుగు, హిందీ భాషలను నేర్పించింది. ఆ సమయంలోనే ఆమె భర్త సుబ్బారావు చనిపోయారు.

1930 వ సంవత్సరంలో గాంధీగారు ఉప్పుసత్యాగ్రహం ప్రారంభించారు . ఆ ఉద్యమంలో స్త్రీలు ప్రవేశించరాదని ఆయన అన్నారు. కాని దుర్గాబాయి పట్టుబట్టి గాంధీగారి అనుమతితో చెన్నై నగరంలో బహిరంగ సభను ఏర్పాటుచేసింది. అందులో 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమెను 1930 మే 25వ తేదీన అరెస్టు చేసి రాయవేలూరు జైలుకు పంపారు. పది నెలల తర్వాత గాంధీ ఇర్విన్ ల ఒప్పందం ప్రకారం అరెస్టు చేసిన వారందరినీ విడుదలచేశారు.

© KTBS NOT TO BE REPUBLISHED

ఆమె జైలు నుంచి విడుదలైన తర్వాత మద్రాసు చేరుకోగా ప్రజలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అదే సంవత్సరం కరాచీలో జరిగిన కాంగ్రేస్ మహా సభలకు హాజరై తిరిగి వచ్చింది.

రెండోసారి కాకినాడలో అరెస్టు చేసి ప్రభుత్వం ఆమెను మధుర జైలుకు పంపింది. మధుర జైలులో ఆమె ఆరోగ్యం దెబ్బతింది. జైలునుంచి విడుదలైన తర్వాత ఆరోగ్యం సరిగా లేనందున ఆమె రాజకీయాలకు కొంతకాలం దూరంగా ఉండవలసి వచ్చింది. ఆ సమయంలోనే అంటే తన 24వ ఏట ఆమె విద్యాభ్యాసం మొదలుపెట్టింది. ప్రైవేటుగా బనారస్ మెట్రిక్ పరీక్షలకు కట్టి ఉత్తీర్ణురాలైంది. తర్వాత బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివి పాసైంది. ఆ తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో ఆనర్స్ చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివి పట్టా పుచ్చుకుని శ్రీ సి.హెచ్. రాఘవరావుగారి దగ్గర జూనియర్ న్యాయవాదిగా చేరింది. అనతి కాలంలోనే ఆమె ప్రముఖ న్యాయవాదిగా కీర్తి సంపాదించుకొంది.

దుర్గాబాయి మహిళాభ్యుదయం కోసం 1938 లో ఆంధ్రమహిళా సభను ప్రాంభించింది. ఆ సభ ద్వారా ఎందరో అనాథ స్త్రీలకు విద్య, ఆరోగ్యం ప్రసాదించి వారు స్వతంత్రంగా జీవించేందుకు చేయూతనిచ్చింది. ఈమె కృషి ఫలితంగా ఏర్పడిన ఆంధ్రమహిళా సభ స్త్రీల ఆభ్యుదయానికి ఇప్పటికీ అనేక విధాలుగా కృషి చేస్తోంది.

తెలుగువారి ఆడపడుచైన దుర్గాబాయి అప్పటి ఆర్థిక మంత్రి, మరాఠీ వాడైన చింతామణి దేశ్‌ముఖ్‌ను వివాహం చేసుకొంది. అప్పటినుంచి ఆమె పేరు దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గా మారింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన జాతీయ ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులు చేపట్టింది. తన జీవితాన్ని పూర్తిగా దేశ సేవకే వినియోగించిన దుర్గాబాయికి మన జాతీయ ప్రభుత్వం'పద్మవిభూషణ' బిరుదు ఇచ్చి సత్కరించింది.

1981 మే 9వ తేదీన దుర్గాబాయి భౌతికంగా మనకు దూరమైనా, ఆమె చేసిన బహుముఖ సేవలు అనుపమానం. ఇంతటి గొప్ప వ్యక్తి మన ఆంధ్రుల ఆడపడుచు కావడం నిజంగా మనం ఎంతో గర్వించదగ్గ విషయం.

©KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| మహాసభ | వేదిక | విరాళాలు | తటపటాయించు |
| అల్లారుముద్దుగా | దేశీయ | మిల్లుబట్టలు | మందలించు |
| బహిరంగ సభ | ఒప్పందం | వాలంటీర్లు | జాతీయ ప్రభుత్వం |
| స్త్రీ జనోద్ధరణ | అనుపమానం | | |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

దొన్నె=నీళ్ళు తాగడానికి తయారుచేసుకొనే చిన్న పాత్ర; దిట్ట=ధైర్యమున్న స్త్రీ; సత్యాగ్రహం = అహింసామార్గంలో కార్యాన్ని సాధించే ఒక విధానం; విరాళం = ఉదారంగా ఇవ్వ బడినట్టిది; మందలించు = చీవాట్లుపెట్టు; ఆహుతి=కాల్చడం, వాలంటీర్లు= స్వయం సేవకులు ; నేర్పరి=నిపుణుడు.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను నింపండి.

1. వేదిక చుట్టూ ఇసుకవేస్తే .................... జనం.
2. ఆమె .................. అందరూ ఆశ్చర్యపోయారు.
3. చిన్నప్పటినుంచీ దుర్గాబాయి చాలా .................
4. అప్పటికి ఆమె వయస్సు ...................... మాత్రమే.
5. ఆ సమయంలోనే ఆమె భర్త సుబ్బారావు ...................

II. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

©KTBS NOT TO BE REPUBLISHED

1. అవసరం ×

2. స్వదేశం ×

3. బహిరంగం ×

4. ముందుకు ×

III. కింది వాటిని జతచేయండి.

| | | | |
|---|---|---|---|
| 1. ఆయనెవరో | (అ) ఉపన్యసిస్తున్నారు | ( | ) |
| 2. వేదిక మీద మహాత్మగాంధీగారు | (ఆ) పన్నెండేళ్ళు మాత్రమే | ( | ) |
| 3. అప్పటికి ఆమె వయస్సు | (సి) కీర్తి సంపాదించుకొంది | ( | ) |
| 4. ఆమె ప్రముఖ న్యాయవాదిగా | (ఈ) నాకు తెలుసు | ( | ) |

IV. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| మహాసభ | విరాళాలు | తటపటాయించు |
| అల్లారుముద్దుగా | మందిలించు | బహిరంగసభ |
| ఒప్పందం | జాతీయప్రభుత్వం | అనుపమానం |

V. కింది పదాలను కలిపి రాయండి.

1. చేతులకు + ఉన్న =

2. వారు + అందరినీ =

@KTRS NOT TO BE REPUBLISHED

VI. కింది మాటలను ఎవరు ఎవరితో అన్నారో వివరించండి.

1. నీ చేతులుకున్న బంగారు గాజులు  కూడా ఇస్తావా పాపా!
2. మంచిదానివేలే అమ్మాయ్ ! ఆయన ఎవరనుకున్నావ్?
3. దేశానికి కావాల్సింది నీవంటివాళ్ళేనమ్మా!

VII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. దుర్గాబాయ్ తల్లిదండ్రులెవరు?
2. ఉప్పుసత్యాగ్రహం ఎప్పుడు ప్రారంభించారు?
3. దుర్గాబాయ్ న్యాయశాస్త్రం ఎక్కడ చదివింది?
4. ఆంధ్ర మహిళా సభను ఏసంవత్సరం ప్రారంభించారు?
5. చింతామణి దేశ్‌ముఖ్ ఎవరు?
6. దుర్గాబాయ్ ఎప్పుడు మరణించారు?

VIII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. దుర్గాబాయ్ బాల్యం గురించి రాయండి.
2. దుర్గాబాయ్  విద్యాభ్యాసం గురించి రాయండి.
3. దుర్గాబాయ్ స్త్రీ జనోద్ధరణ గురించి రాయండి.

* ఉపాధ్యాయులకు సూచనలు :

1. కొంతమంది దేశభక్తుల గురించి పిల్లలకు తెలియజేయండి.
2. రుద్రమదేవి, కృష్ణదేవరాయలవంటి ధీరుల గురించి తెల్పండి.

©KTBS
NOT TO BE REPUBLISHED

# 5. లేఖ

C5U2C9

ఉద్దేశం :

ఒక వ్యక్తి మరొక వ్యక్తికి సమాచారం అందించడానికి లేఖలు (ఉత్తరాలు) ఉపయోగపడుతాయి. లేఖ రచన అనేది ఒక సాహిత్య ప్రక్రియగా ప్రాముఖ్యతను సంతరించుకొంది. ఈ లేఖలు రాసే విషయాన్ని బట్టి, వ్యక్తులను బట్టి అనేక రకాలుగా ఉంటాయి. ఏ లేఖలోనైనా సమాచారాన్ని స్పష్టంగా అందించడం అనేది ముఖ్య లక్షణంగా ఉంటుంది. ప్రసిద్ధ వ్యక్తులు, రచయితల లేఖలు ప్రత్యేక గ్రంథాలుగా ముద్రింపబడటం చూస్తున్నాం. జాతికి మార్గదర్శకమైన అంశాలు వీటిలో గోచరిస్తాయి.

ప్రస్తుత లేఖ ఒక దర్శనీయ స్థలానికి సంబంధించింది.

@KTBS NOT TO BE REPUBLISHED

హైదరాబాదు,

తేది 01-06-2013.

ప్రియమైన రాము!

ఇక్కడ మేమంతా క్షేమం. మీరంతా క్షేమమని తలుస్తాను. నువ్వు బాగా చదువుకుంటున్నావా? మా ఉపాధ్యాయులు పాఠాలు చక్కగా చెప్తున్నారు. మా పాఠశాలకు కంప్యూటర్లు వచ్చాయి. వాటిద్వారా మాకు పాఠాలు బోధిస్తున్నారు. మా తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు కోటప్పకొండ విహార యాత్రకు తీసుకొని వెళ్లారు. ఆ విశేషాలు నీకు వివరంగా చెప్పాలని ఉంది.

ఆంధ్ర రాష్ట్రంలో గుంటూరు జిల్లాలో నరసారావుపేటకు ఏడు మైళ్ల దూరంలో కోటప్పకొండ ఉంది. ఇది ఎల్లమంద, కొంటకావూరు మధ్య ఉన్న పర్వత ప్రాంతంలో ఉంది. ఈ కొండమీద 600 అడుగుల ఎత్తున కోటేశ్వర స్వామి ఆలయం ఉంది. పూర్వపు శాసన ఆధారాలను బట్టి క్రీ. శ. 11 వ శతాబ్దానికే ఈ గుడి ఉందని తెలుస్తోంది. ఈ కొండ ఎత్తు 1587 అడుగులు. 1500 ఎకరాల వైశాల్యం, 8 మైళ్ళ చుట్టుకొలతతో అందంగా ఉంటుంది. ఈ కొండ చుట్టూ రాళ్ళ మధ్యలో చిన్న చిన్న నీటి గుంటలు ఉన్నాయి. వీటిని దొనలు అంటారు. వీటిలో జనం స్నానాలు చేస్తారు. ఈ కొండ మధ్యలో పాపనాశనమనే తీర్థం ఉంది. ఇది శివుడు

స్వయంగా త్రిశూలంతో కొట్టగా ఏర్పడిందట. దీనిలో స్నానం చేస్తే పాపాలు పోతాయని ప్రజల నమ్మకం.

ఈ కొండ ఏ ప్రక్కనుంచి చూసినా మూడు కూటాలు కనిపిస్తాయి. కూటాలు అంటే శిఖరాలు. వీటికి త్రిమూర్తుల పేర్లున్నాయి. అందుకే కోటప్పకొండకు 'త్రికూటాచలము' అని కూడా పేరు ఉంది. మూడు కూటాల మీద మూడు లింగాలున్నాయి. మధ్య శిఖరం మీద వెలసిన శివునికి త్రికూటేశ్వరుడని పేరు. ఈయనకు 'ఎల్లమందకోటేశ్వరుడు', 'కోటప్ప,' 'కోటయ్య' అని కూడా పేర్లున్నాయి.

కొండ కింద గొల్లభామ గుడి ఉంది. ముందుగా ఆమెను దర్శించిన తరువాత కోటప్పను దర్శిస్తారు. ఆనందవల్లి అనే పేరుగల ఈమె శివభక్తురాలు. ఈ త్రికూటేశ్వరునే స్మరిస్తూ శివైక్యం చెందింది. అందువల్లే ఈమెకు ఈ భాగ్యం కలిగింది.

కోటప్పకొండ ఆలయంలో ఎల్లవేళలా అఖండ దీపారాధన, విశిష్ట పూజలు జరుగుతుంటాయి. ఆంధ్ర రాష్ట్రంలోని పంచారామాలకున్న ప్రాశస్త్యం ఈ క్షేత్రానికీ ఉంది. త్రికూటానికి దక్షిణాన ఓంకార నది ప్రవహిస్తోంది. దీనికి 'ఓగేరు' అనే పేరు కూడా ఉంది.

మహాశివరాత్రికి ఇక్కడ పెద్ద ఉత్సవం జరుగుతుంది. ఈ వేడుకల్లో కుల, మత, ప్రాంత, భాషాభేదం లేకుండా ప్రజలు తండోపతండాలుగా పాల్గొంటారు. పశువులతో కొండచుట్టూ ప్రదక్షిణాలు చేస్తారు. ఈ సందర్భంగా సంత జరుగుతుంది. ఈ సంతలో తినుబండారాలు, పండ్లు, గిన్నెలు, బట్టలు, బొమ్మలు, వ్యవసాయపు పనిముట్లు, వెదురు సామాన్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు అమ్ముతారు.

కోటప్పకొండ అనగానే 'ప్రభల పండగ' అనే మాట నువ్వు వినే ఉంటావు. ప్రభలు అసంఖ్యాకంగా వస్తాయి. ఈ ప్రభలు చాలా అందంగా ఉంటాయి. వెదురు కర్రలతో దీర్ఘ చతురస్రంగా పొడవైన ఆకారాలు నిర్మిస్తారు, పైన ముక్కోణంగా అగ్రభాగాన్ని అమర్చెదరు. రంగురంగుల గుడ్డలతోను, కాగితాలతోను వాటిని కప్పుతారు. వాటి మీద రకరకాల బొమ్మలు, నగషిలు లిఖించి కన్నుల పండువుగా ప్రభల్ని తయారుచేస్తారు. వాటిని బలమైన ఎడ్లబండ్ల పైకెక్కించి కోటప్పకొండకు తీసుకొని వస్తారు. ప్రభకు చివర గంటలు, కలశాలు, విద్యుద్దీపాలు అమరుస్తారు.

© KTBS NOT TO BE REPUBLISHED

ఈ దీపాలను 'ఆకాశదీపాలని' పిలుస్తారు, ఈ ప్రభలలో కొన్ని 35 మీటర్ల ఎత్తు ఉంటాయి. వీటి తయారీకి సుమారు 50 వేల రూపాయల దాకా ఖర్చవుతుంది. ఈ ప్రభలతో ఆ ప్రాంతమంతా నిండిపోయి చూడడానికి ఎంతో మనోహరంగా ఉంటుంది. చిన్న చిన్న ప్రభలను భుజాల మీద పెట్టుకొని కొండ చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

కోటప్పకొండ చుట్టూ ఉండే ప్రకృతి దృశ్యాలు మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. ఈ మధ్యనే కొండపైకి ఘాట్ రోడ్డు వేశారు. నిజంగా కోటప్పకొండ చూడవలసిన తిరునాళ్ళ ప్రదేశం.

మనదేశంలో అన్ని ప్రాంతాల్లో ఈ జాతరలు, తిరునాళ్ళు తరచుగా జరుగుతుంటాయి. గ్రామ జీవనంలో గ్రామస్తుల నమ్మకాలు ఈ సంబరాలుగా మనకు కనిపిస్తాయి. ఇవి మన సంప్రదాయానికి ప్రతిబింబాలు. వీటివల్ల ప్రజల్లో సమైక్యతా భావం పెంపొందుతుంది. వివిధ ప్రాంతాల వారి ఆచార వ్యవహారాలు తెలుస్తాయి. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి దార్లు ఏర్పడుతాయి. వర్తక వాణిజ్యాలు వృద్ధిచెందుతాయి. ఇటువంటి విశేషాలు తెలుసుకోవడం మన చదువులో ఒక భాగమే కదా! నీకు తెలిసిన, నువ్వు చూసిన తిరునాళ్ళ వివరాలు, విశేషాలు ఏమైనా ఉంటే తెలియజేసేది. ఈ లేఖలోని విషయాలను మీ మిత్రులందరికీ తెలపాలి.

నీ మిత్రుడు

రఘు

చిరునామా :

ఎం. రాము.

7వ తరగతి.

మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,

కావలి.

©KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | |
|---|---|---|
| మార్గదర్శకం | గోచరించు | దొనలు |
| కూటం | అఖండదీపారాధన | ఆహ్లాదం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

మార్గదర్శకం =పర్యవేక్షణ; గోచరించు=కనపడు; దొనలు=నీటిగుంటలు; కూటం = శిఖరం; అఖండదీపం = దేవాలయంలో ఎల్లప్పుడూవెలిగే దీపం; ఆహ్లాదం = సంతోషం.

విశేషాంశాలు ; పంచారామాలు 1. భామారామం (ద్రాక్షారామం), 2. కొమరారామం. 3. సోమారామం 4. క్షీరారామం 5. అమరారామం.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. మాపాఠశాలకు ................... వచ్చాయి.
2. దీనిలో స్నానం చేస్తే ................ పోతాయని ప్రజల నమ్మకం.
3. ఈ దీపాలను ................ అని పిలుస్తారు.
4. ప్రభలు ..................... వస్తాయి.
5. వర్తక వాణిజ్యాలు ......................

II. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

1. అసంఖ్యాకం
2. తండోపతండాలు
3. కొలబద్దలు
4. ఆచారవ్యవహారాలు



@KTBS NOT TO BE REPUBLISHED

III. కింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలు రాయండి. [పర్యాయ పదాలు]

1. అచలం ..............................
2. గుడి ..................................
3. వర్తకం ...............................
4. శివుడు ...............................

IV. కింది మాటలను అర్థవంతంగా జతచేయండి.

| | |
|---|---|
| 1. లేఖలు | దొనలు |
| 2. విద్యార్థులు | తీర్థం |
| 3. నీటిగుంటలు | త్రికూటాచలం |
| 4. ఓంకారనది | సమాచారం |
| 5. గొల్లభామ గుడి | విహారయాత్ర |
| 6. పాపనాశనం | ఓగేరు |
| 7. కోటప్పకొండ | శివభక్తురాలు |
| 8. ఆనందవల్లి | ముందుగా దర్శించాలి |

V. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. కోటప్పకొండ ఎక్కడ ఉంది?
2. కోటప్పకొండ ఎత్తు ఎంత?
3. ఆనందవల్లి ఎవరు?
4. ఈ లేఖను ఎవరు ఎవరికి రాశారు?
5. ఓంకార నది ఎక్కడ ఉంది?
6. లేఖ ముఖ్యలక్షణం ఏమిటి?
7. కోటప్పకొండమీద జరిగే ఉత్సవం ఏది?

@KTBS NOT TO BE REPUBLISHED

VI. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. కోటప్పకొండ గురించి రాయండి.
2. జాతర, తిరునాళ్ల వల్ల కలిగే లాభాలేమిటి?
3. ప్రభల పండగ గురించి రాయండి.
4. పాపనాశనం అనే తీర్థం విశిష్టత ఏమిటి?
5. కోటప్పకొండకు త్రికూటాచలమని పేరు ఎందుకు వచ్చింది?
6. మహా శివరాత్రికి సంతలో ఏమేమి అమ్ముతారు?

VII. కింది పనులను చేయండి.

1. లేఖల ద్వారా కూడా స్నేహం చేయవచ్చు. వీటినే కలం స్నేహమంటాం. కలం స్నేహంద్వారా ఎంత దూరంలో ఉన్నవారితోనైనా స్నేహం చేయవచ్చు. మీరూ ప్రయత్నించండి.
2. లేఖలవల్ల కేవలం క్షేమ సమాచారాలే కాదు, మరెన్నో విషయాలు తెలుస్తాయి. అందుకే మీకు పెద్దలు, మిత్రులు రాసిన ఉత్తరాలు జాగ్రత్తగా దాచుకోండి.
3. మీకు నచ్చిన అంశాల గురించి మిత్రులకు లేఖ ద్వారా తెలియజేయండి.
4. ఈ మధ్య మీరు చూసిన స్థలం/ఊరు గురించి మీ మిత్రునికి/మిత్రురాలికి లేఖ రాయండి.

* ఉపాధ్యాయులకు సూచనలు.

లేఖల్లోని రకాల గురించి తెలియజేయండి.

© KTBS NOT TO BE REPUBLISHED